ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 5 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 249 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఇండ్లులేని పేదలకు తీపి కబురు...

ఇందిరమ్మ ఇళ్లపై సర్కార్ కీలక అప్డేట్
డిసెంబర్ 5న యాప్ ప్రారంభం...
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన



## గుజరాత్ రాష్ట్రంలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చర్చకు

# కేంద్ర మంత్రులు సిద్ధమా..?

-పది నెలల్లో 50 వేల పైగా ఉద్యోగాలు ఇచ్చాం
-యువ వికాసానికి ఇందిరమ్మ రాజ్యంలో బాటలు వేసాం
-పెద్దపల్లి సభలో సీఎం రేవంత్ రెడ్డి
-1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
-బస్టాండ్ వద్ద 4 ఎకరాల 31 గుంటల భూమి బస్ డిపో కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ
-66 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించాం
-రాబోయే 10 సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
-పేదవాడికి విద్య ఉపాధి వస్తే ఒక తరం బాగు పడుతుంది
-పెద్దపల్లి జిల్లాలో నేడు డిపో ఏర్పాటు చేశాం..., .,రేపు రామగుండానికి విమానాశ్రయం తెస్తాం
-పెద్దపెల్లి జిల్లాలో నిర్వహించిన యువ వికాసం విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-04 అక్షరం న్యూస్**
రాష్ట్రంలోనే యువ వికాసానికి ఇందిరమ్మ రాజ్యంలో బాటలు వేసామని, ప్రభుత్వ రంగంలోనే ఖాళీలు భర్తీ చేయడంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా మన యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణ పై దృష్టి సారించామని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా తొలగించే దిశగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

ప్రజా పాలన %-% ప్రజా విజయోత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా పెద్ద కాల్వలలో నిర్వహించిన యువ వికాసం విజయోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్గ సహచరులు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహ భరితంగా సాగింది.



## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు



**హైదరాబాద్(అక్షరం న్యూస్)**
తెలంగాణ ప్రభుత్వం మరో విజయం సాధించింది. ప్రపంచ టెక్నాలజీ దిగ్గజం గూగుల్, హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ స్థాపనకు అంగీకరించింది. ఇది భారత్‌లో తొలి సెంటర్‌గా, ఏషియా పసిఫిక్‌లో రెండవదిగా, ప్రపంచవ్యాప్తంగా ఐదవదిగా గుర్తింపు పొందనుంది. గూగుల్ %యాజ%, తెలంగాణ ప్రభుత్వం మధ్య బుధవారం ఈ కీలక ఒప్పందం కుదిరింది. గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ హైదరాబాద్‌ను గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ హబ్‌గా తీర్చిదిద్దనుంది. గూగుల్ సెంటర్ సైబర్ భద్రత, ఆన్‌లైన్ సేఫ్టీ ఉత్పత్తుల రూపకల్పనపై ఫోకస్ చేయనుంది . అధునాతన పరిశోధనలతో పాటు ఎఐ ఆధారిత భద్రతా పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది.






## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై


# కేసు నమోదు




**హైదరాబాద్(అక్షరం న్యూస్)**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు 20 మంది అనుచరులపై సైతం కేసు నమోదైంది.
విధులను అడ్డగించడంతో పాటు బెదిరింపులకు దిగారని ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వణికించిన భూకంపం

రాష్ట్రంలో 5.3 తీవ్రతతో కంపించిన భూమి
ఉదయం 7.27కు ప్రకంపనలు
3 నుంచి 7 సెకన్ల వరకు ప్రభావం
మేడారంలో 40 కి.మీ. లోతులో కేంద్రం
హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, వరంగల్, కరీంనగర్, నల్లగొండ జిల్లాలపై ప్రభావం
ఏపీలోనూ పలు ప్రాంతాల్లో ప్రకంపనలు
భయంతో ఇళ్ల నుంచి ప్రజల పరుగులు
నేను కూడా ఆందోళనతో బయటకొచ్చా
ములుగు కలెక్టర్ దివాకర
వారంపాటు తదనంతర ప్రకంపనలు!
దేంజర్ జోన్‌లో
భద్రాద్రి.. హైదరాబాద్ సేఫ్



**హైదరాబాద్(అక్షరం న్యూస్)**
తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల భూమి కంపించింది. దాదాపు 30 ఏళ్ల తర్వాత 5 కంటే ఎక్కువ తీవ్రతతో భూకంపం సంభవించింది. బుధవారం ఉదయం 7.27 గంటల సమయంలో ములుగులోని మేడారం కేంద్రంగా 3-7 సెకన్ల పాటు కొనసాగిన ప్రకంపనలతో కొన్ని చోట్ల ఇళ్ల గోడలు, నేల బీటలువారాయి. జనం భయంతో ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు. వాహనాలపై వెళ్తున్నవారు ఏం జరుగుతోందో తెలియక కంగారుపడ్డారు. ఉదయం వాహ్యాళికి వెళ్లినవారు ఉలిక్కిపడ్డారు. మేడారం వద్ద భూమిలో 40 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలంగాణ విపత్తు నిర్వహణ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ తెలిపారు. భూకంప తీవ్రత 5.3గా నమోదైనట్లు వివరించారు. ఎక్కువ లోతులో భూకంపం రావడం వల్ల.. ఆస్తి, ప్రాణనష్టం

## చెక్ పోస్ట్ లలో భారీ అవినీతి

### ఎసిబికి చిక్కిన సిబ్బంది

హైదరాబాద్ : రాష్ట్రంలోని పలు చెక్‌పోస్టుల్లో ఏసీబీ అధికారులు నేడు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా లెక్కలు చూపని నగదును ఏసీబీ బృందాలు సీజ్ చేశాయి. విష్ణుపురం చెక్‌పోస్టులో రూ. 86,500, భోరజ్(ఆదిలాబాద్) చెక్‌పోస్టులో రూ. 62,500, అలంపూర్ చెక్‌పోస్టులో రూ. 29,200 సీజ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ చెక్‌పోస్టుల్లో అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు. అలాగే మరో ఏడు ప్రాంతాలలో కూడా తనిఖీలు నిర్వహిస్తున్నామని, పూర్తి వివరాలు త్వరలో అందిస్తామని ఎసిబి అధికారులు వెల్లడించారు.



## నెరవేరిన చిరకాల స్వప్నం .

-పెద్దపల్లి కి బస్సు డిపో మంజూరు -మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే విజయరమణ

**హైదరాబాద్(అక్షరం న్యూస్)**
దశాబ్దాల కాలంగా నెరవేరని పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నం ఆర్టీసీ బస్ డిపో మంజూరయింది. ప్రతి ఎన్నికలకు ముందు అన్ని పార్టీల అభ్యర్థులు ఇతర హామీలతో పాటు ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం, ఐదేళ్లు గడిచిపోవడం దశాబ్దాల కాలంగా నడుస్తూ వస్తుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే విజయ రమణారావు కచ్చితంగా బస్ డిపో ఏర్పాటు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. గెలిచిన నాటినుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి పలుమార్లు ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు చేయాలని విన్నవించారు.



## గుజరాత్ రాష్ట్రంలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చర్చకు

# కేంద్ర మంత్రులు సిద్ధమా..?







యువ వికాసం విజయోత్సవ సభలో పాల్గొనేందుకు పెద్దపెల్లి జిల్లాకు విచ్చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కు జిల్ల కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఘన స్వాగతం పలికారు.

పెద్ద కాల్వలలో ఏర్పాటు చేసిన యువ వికాసం విజయోత్సవ సభకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో 1024 కోట్ల 90 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. సభా ప్రాంగణం సమీపంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం పరిశీలించారు.

అనంతరం గ్రూప్ 4, సింగరేణి పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ముఖ్య మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో యువతకి నైపుణ్యత అందించే దిశగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కిమ్స్ హాస్పిటల్, లక్ష్యా సంస్థ, రెడింగ్ టన్, లాజిస్టిక్ స్కిల్ కౌన్సిల్, జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్, డాక్టర్ రెడ్డి ల్యాబ్స్ ,అర్ బిందు ఫార్మా బ్లూ వీల్స్ వంటి 7 సంస్థలకు మధ్య ఎంఓయూ పూర్తి చేశారు.

ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలను యువతకు చేరువ చేసేందుకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డీ.ఈ.ఈ.టి ( డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ) ను ముఖ్య మంత్రి రేవంత్ ప్రారంభించారు. విద్యార్థులకు, యువకులకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను సీఎం ఆవిష్కరించారు.

అనంతరం యువ వికాస విజయోత్సవ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి లిముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,లి గత సంవత్సరం ప్రజలు ఇచ్చిన విలక్షణమైన తీర్పు కారణంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.కరీంనగర్ గడ్డ నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ఆనాడు సోనియా గాంధీ ఇచ్చిన మాట మేరకు 2014 లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశామని తెలిపారు.

లిలిగతంలో 2 పర్యాయాలు పాలించిన కేసిఆర్ హయాంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కేసిఆర్ మాత్రం ఎకరం పొలంలో కోటి రూపాయల ఆదాయం పొందే రహస్యం మాత్రం రైతులకు చెప్పలేదని, రైతాంగానికి ఎస్సారెస్పీ నీళ్లు ఇవ్వకపోతే పోరాటం చేసిన ప్రస్తుత ఎమ్మెల్యేను గత పాలకులు కరీంనగర్ జైల్లో బంధించారని సీఎం రేవంత్ గుర్తు చేశారులి

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు , మంత్రిగా శ్రీధర్ బాబు ఉన్నారు కాబట్టే నేడు జిల్లాకు 1024 కోట్ల మంజూరు అయ్యాయని ,రోడ్లు భవనాల శాఖ , సాగు నీటి పారుదల శాఖ, ఆర్టీసీ బస్సు డిపో వంటి అభివృద్ధి పనులు మంజూరు చేసుకున్నామని, స్థానిక నాయకుల ఇచ్చిన నివేదిక పరిశీలించి సానూకులంగా నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

తుమ్మిడి హెట్టి దగ్గర బ్యారేజీ నిర్మించి ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాలకు సాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. లిలి10 సంవత్సరాల పాలన, 10 నెలల పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని ముఖ్యమంత్రి ప్రజలను కోరారులి

గత ప్రభుత్వాలు ధాన్యానికి బోనస్ ఎందుకు ఇవ్వలేక పోయాయో ప్రజలు ఆలోచించాలని, అత్యధికంగా 2 లక్షల ఎకరాలలో సన్న రకం వడ్లు పండించిన రైతులు పెద్దపెల్లి జిల్లాలో ఉన్నారు, 95 శాతం రైతుల ఖాతాలలో డబ్బులు పడ్డాయని అన్నారు.

నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం సంవత్సర పాలనలో 55 వేల 143 ఉద్యోగాలు భర్తీ చేసామని, హెూం శాఖ, విద్యా శాఖ, వైద్య శాఖ, గ్రూప్స్, రెవెన్యూ శాఖ పశ్చిమవర్ధక శాఖ పంచాయతీ శాఖ మొదలగు వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీలను నింపామని అన్నారు.

లిలినరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు, దేశ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాలు పని చేశారు, ఏ సంవత్సరమైనా గుజరాత్ రాష్ట్రంలో 50 వేల ఉద్యోగాలు ఇచ్చారా? చర్చకు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సిద్ధమా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారులి

గత ప్రభుత్వం లక్షా 2 వేల కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే కూలిపోయిందని, శ్రీశైలం ,నాగార్జున సాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి, బీమా , కోయిల్ సాగర్ , ఎల్లంపల్లి ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి, కాళేశ్వరం ఎలా ఉన్నాయో కేసిఆర్ చూడాలని అన్నారు.

లిలికాళేశ్వరం నుంచి చుక్క నీరు పారనప్పటికీ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చరిత్రలో ఎప్పుడూ లేనంతగా, ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి రికార్డు సృష్టించామని అన్నారు.లి. గతంలో ఐకేపి కేంద్రాలు తెరవమంటే ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదు, వరి వేస్తే ఉరి వేసుకోవాలని అని కర్కషంగా చెప్పింది కేసీఆర్ కాదా? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు.

నేడు ప్రజా ప్రభుత్వంలో రైతులకు ప్రతి గింజ మద్దతు ధర తో పాటు బోనస్ రావడం లేదా రైతులు ఆలోచించుకోవాలని అన్నారు. లిలిఅధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల 35 వేల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని అన్నారులి

స్వయం సహాయక సంఘాలను గతంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, రాబోయే 10 సంవత్సరాలలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, ఐకెపి కేంద్రాలు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, ఆర్టీసీలో కిరాయి బస్సులు వంటి ప్రతి వ్యాపారంలో మహిళల ను భాగస్వామ్యం చేస్తామని అన్నారు.

గతంలో విశ్వవిద్యాలయాలను కెసిఆర్ నిర్లక్ష్యం చేస్తే
ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విశ్వ విద్యాలయాలో వీసి లను నియమించడమే కాకుండా 11 వేల టీచర్ల నియామకం పూర్తి చేసి మారు మూల ప్రాంతాల్లోని పాఠశాలలో కూడా టీచర్లను ఏర్పాటు చేశాంమని, ప్రతి పేదవాడికి విద్యను దగ్గరికి చేసే ప్రయత్నంలో భాగంగా ఏ ప్రాంతంలో జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాలలో పాలిటెక్నిక్ కళాశాలలో లేవో పరిశీలించి మంజూరు చేస్తామని,శాతవాహన విశ్వవిద్యాలయానికి లా కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తున్నామని అన్నారు.

ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పద్ధతి ప్రకారం చెల్లిస్తున్నాం, 40 శాతం డైట్ చార్జిలు, 200 శాతం వరకు కాస్మోటిక్ చార్జీలు పెంచామని, కోటి 10 లక్షల మంది ఆడబిడ్డ ఉచితంగా బస్సు ప్రయాణం, 3700 కోట్ల ఖర్చు పెట్టామని,500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.

లి21 నుంచి 35 సంవత్సరాలు మనిషి జీవితంలో చాలా కీలకం, కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగే యువకులకు విముక్తి కల్పించామని, 5 సంవత్సరాల కోసం ప్రజలు తీర్పు ఇచ్చారని, ఒక్క రోజుల్లోనే అద్భుతాలు జరుగుతాయా, ఏ పనికైనా ఒక పద్ధతి ఉంటుందని అన్నారు. సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నందుకు ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ప్రజా ప్రభుత్వాన్ని అభినందించాలని, ఆయన స్థాయి పెరుగుతుందని అన్నారులి

గతంలో వరంగల్, రామగుండం ఆదిలాబాద్ కొత్తగూడెం లో విమానాశ్రయాలు తేలేదు, నేడు ప్రజా ప్రభుత్వం వాటి ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు.95 శాతం కులగణన పూర్తి చేసుకున్నాం, కెసిఆర్ ఎందుకు కుల గణన లలో పాల్గొనడం లేదో బీసీ సంఘాలు ప్రశ్నించాలని అన్నారు.

రాజీవ్ గాంధీ మహిళలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించారు, మహిళలకు సముచితమైన స్థానం ఉండాలని అన్నారు. సిద్దిపేట జిల్లా లో కో-కోకోలా ఫ్యాక్టరీ ప్రారంభించాం, భవిష్యత్తులో మంథని ప్రాంతానికి మరో కోకోకోలా ఫ్యాక్టరీ తెస్తామని చెప్పారు.

అంతకుముందు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, ఉన్నత స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై

# కేసు నమోదు

కాగా,, ఫోన్ ట్యాపింగ్ అంశంపై ఫిర్యాదు చేసేందుకు పాడి కౌశిక్‌రెడ్డి పీఎస్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి కలిసి తన ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారని.. వీరిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేసేందుకు ఆయన పీఎస్‌కి వెళ్లారు.

– %ూాఇజవతీఅంవఎవత్ –

%బంజారాహిల్స్ ఏసీపీకి ఇవాళ ఉదయం ఫోన్ చేస్తే 3 గంటలకు రమ్మన్నారని.. తాను స్టేషన్‌కు వెళ్లేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారని.. సీఐ సైతం వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తే తనతో పార్టీ కార్యకర్తలు ప్రశ్నించారన్నారు. తాను ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారని.. డీజీపీ కన్నా ఎక్కువ ప్రోటోకాల్ ఎమ్మెల్యేకు ఉంటుందని సీఐకి ఉంటుందని.. పదవులు లేని సీఎం సోదరులకు పోలీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఓ మిత్రుడి పార్టీకి వెళితే శివధర్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేసి.. అక్కడికి పోలీసులను పంపారని.. నా దగ్గర డ్రగ్స్ పెట్టించి కేసు పెట్టించాలని శివధర్ రెడ్డి ప్రయత్నించారన్నారు. సీఎం రేవంత్, శివధర్రెడ్డిపై కేసు నమోదు చేయాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు

# నెరవేరిన చిరకాల స్వప్నం .

సీఎం పర్యటన నేపథ్యంలో పెద్దపల్లి ప్రజల చిరకాల స్వకమైన బదిలీపు మంజూరు చేయించి మాట నిలుపుకున్నారు. బస్సు డిపో ఏర్పాటుతో పెద్దపల్లి ప్రాంతంలోని మారుమూల గ్రామాల్లోకి కూడా బస్సు సౌకర్యం అందుబాటులోకి రానుంది. పెద్దపల్లి లో పలు గ్రామాల నుండి మండల కేంద్రాలకు అలాగే జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రయాణీకులకు ఇబ్బందులూ తీర్చడానికి అహర్నిశలు శ్రమించి సిఎం రేవంత్ రెడ్డి ని ఒప్పించి బస్ డిపో మంజూరు చేయించుకున్నారు.

%బస్ డిపో మంజూరుకు కృషి చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు నియోజకవర్గ ప్రజల ప్రక్షాన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. జీవో నంబర్ 915 ద్వారా ప్రభుత్వం పెద్దపల్లికి బస్ డిపో మంజూరు చేయడంతో పాటు 4.31 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఫ్రీ ఆఫ్ కాస్ట్ బేసిస్ లో అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

గత 20 ఏళ్లుగా కాలంలో ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న విధంగా ఉన్న బస్సు డిపో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో గడవకముందే మంజూరు కావడం, అలాగే పెద్దపల్లి నియోజకవర్గంలో బైపాస్ రోడ్డుతో పాటు, 50 పడకాల ప్రభుత్వాసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ కోసం నిధులు మంజూరయ్యాయి. దీంతోపాటు వందల కోట్ల రూపాయల నిధులు అభివృద్ధి కార్యక్రమాల కోసం మంజూరు కావడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు

సీఎం రేవంత్ రెడ్డి, ఐటి మంత్రి డి శ్రీధర్ బాబు అమెరికాలోని గూగుల్ ప్రధాన కార్యాలయానికి ఆగస్టు 2024లో చేసిన పర్యటన తర్వాత ఈ ఒప్పందానికి నాంది పలికారు. ఈ సెంటర్ స్థాపన కోసం భారత్‌లో వివిధ రాష్ట్రాలు గట్టి పోటీ పడగా, తెలంగాణ ప్రభుత్వం వైపే గూగుల్ మొగ్గు చూపింది.

ఈ సెంటర్ ప్రత్యేకతలివే..
ఇది కటింగ్ ఎడ్జ్ సైబర్ భద్రతా పరిష్కారాలకు గ్లోబల్ స్థాయిలో మార్గదర్శకంగా ఉంటుంది. అంతర్జాతీయ నిపుణులతో కలిసి భారత డిజిటల్ భద్రత సామర్థ్యాలను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తుంది. ఈ సెంటర్ స్థానికంగా వేలకొద్దీ ఉద్యోగాలు కల్పించడమే కాక, హైదరాబాద్‌ను సైబర్ భద్రతా టెక్నాలజీ మెట్రోగా తీర్చిదిద్దుతుంది. గూగుల్ హైదరాబాద్‌నుఈ సెంటర్ స్థాపన కోసం ఎన్నుకున్నందుకు గర్విస్తున్నాము అన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

ఇది హైదరాబాద్ సైబర్ భద్రతలో గ్లోబల్ హబ్‌గా మారడానికి మరో ముందడుగు అని సీఎం పేర్కొన్నారు. గూగుల్ సిఐఓ రాయల్ హాన్సెన్ మాట్లాడుతూ, హైదరాబాద్ గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ కేంద్రంగా ఎదగగలదు. ఈ భాగస్వామ్యం ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ సైబర్ భద్రతా అవసరాలను తీర్చగలదు అని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్‌తో పాటు గూగుల్ క్లౌడ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, స్మార్ట్ సిటీల అభివృద్ధి, ఏఐ, సైబర్ సెక్యూరిటీ శిక్షణ కేంద్రాలపై కూడా చర్చలు కొనసాగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ ముందడుగు రాష్ట్రాన్ని సైబర్ భద్రతలో గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టడానికి దోహదం చేస్తుందని ఐటి శాఖ అభిప్రాయపడింది.

# వణికించిన భూకంపం

సంభవించలేదు. అయితే.. భూకంప ప్రభావం 225 కిలోమీటర్ల వరకు కనిపించింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మొదలు.. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, జగ్గయ్యపేట, నందిగామ, ఏలూరు, విశాఖపట్నం వరకు భూప్రకంపనలు నమోదయ్యాయి. మూడు దశాబ్దాల(1969లో 5.7 తీవ్రత) తర్వాత తెలుగు రాష్ట్రాల్లో ఇదే పెద్ద భూకంపమని, వారం రోజుల వరకు భూకంప తదనంతర ప్రకంపనల ముప్పు పొంచి ఉండవచ్చని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. అయితే.. తెలంగాణ రాష్ట్రం జోన్-3, 2ల్లో ఉన్నందున పెద్దగా ప్రమాదం ఉండదని చెబుతున్నారు.
సీసీ కెమెరాల్లో దృశ్యాలు..

భూకంప ప్రభావం గోదావరి పరీవాహక ప్రాంతాలపై ఎక్కువగా కనిపించింది. ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ, వరంగల్, హనుమకొండ, ఉమ్మడి నల్లగొండ, కరీంనగర్‌తోపాటు.. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలపై కనిపించింది. ములుగులో.. ముఖ్యంగా మేడారం పరిసరాల్లో భూకంపానికి ముందు కుక్కలు అసాధారణంగా అరిచాయని, పక్షులు అరుస్తూ కల్లోలంగా తిరిగాయని స్థానికులు తెలిపారు. మేడారం సమ్మక్క, సారలమ్మల గద్దెల వద్ద ఉన్న సీసీ కెమెరాల్లో భూమి కంపించిన దృశ్యాలు స్పష్టంగా నమోదయ్యాయి. కొంతసేపు అసలేంజరుగుతుందో అర్థంకాలేదని.. ఒక్కసారిగా భూమి కంపించడం తో భయమేసిందని సమ్మక పూజారి సిద్దబోయిన ఆనం ద్, సారలమ్మ పూజారి కాక కిరణ్ తెలిపారు. కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, అశ్వరావుపేట వంటి ప్రాంతాల్లోనూ భూమి కంపించిన దృశ్యాలు సీసీ టీవీల్లో రికార్డయ్యాయి. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ క్రీడా మైదానంలో దాదాపు మీటర్ లోతు గొయ్యి ఏర్పడిందని, ఇళ్లలోని పాత్రలు కిందపడ్డాయని, కొన్ని ఇళ్లకు బీటలు వచ్చాయని స్థానికులు పేర్కొన్నారు. హనుమకొండ 8వ డివిజన్ ఇందిరానగర్‌లో ఓ భవనం రెయిలింగ్ కూలింది. వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి ఎలాంటి ముప్పు వాటిల్లలేదని ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ దేశాయ్ వివరించారు. భూకంపం

తర్వాత పైకప్పుపై తనిఖీలు చేశామన్నారు. కాకతీయుల కాలంలో నిర్మించిన సమయంలో సాండ్‌బాక్స్ టెక్నాలజీలో పునాదులను నిర్మించినా.. పకడ్బందీగా ఉండేలా అదనపు ఏర్పాట్లు చేశామన్నారు.

భూకంపానికి కారణాలేమిటి?

మేడారం-ఐలాపూర్ అడవుల్లో భూకంపం రావడానికి కారణాలేమిటనే కోణంపై జియాలజిస్టులు దృష్టిసారించారు. కొన్ని రోజుల క్రితం ఈ ప్రాంతంలో టోర్నడోల్లాంటి ఈదురుగాలులకు 500 ఎకరాల్లోని లక్షకు పైగా చెట్లు నేలకొరిగిన విషయం తెలిసిందే..! భూకంపానికి ఇది సంకేతమా? అనే అనుమానాలు వ్యక్తమైనా.. ఆ ఘటనతో ఎలాంటి సంబంధం లేదని జియాలజిస్టులు తెలిపారు. మేడారం-ఐలాపూర్ అడవులు గోదావరి పరీవాహకంలో ఉండడమే భూకంపానికి కారణమని అంచనా వేస్తున్నారు.

గోదావరి పరీవాహకాల్లో ముప్పు! డేంజర్ జోన్‌లోనే భద్రాద్రి

తెలంగాణలో కేవలం గోదావరి పరీవాహకాల నుంచి భూకంపాలు వచ్చే ముప్పు ఉందని ఉస్మానియా విశ్వవిద్యాలయ భూభౌతిక శాస్త్ర విభాగం విశ్రాంత ప్రొఫెసర్ జి.రాందాసు తెలిపారు. 1872, నవంబరు 22న సిరోంచాలో 5.0 తీవ్రతతో.. 1969లో భద్రాచలంలో 5.7 తీవ్రతతో భూకంపాలు నమోదైన విషయాన్ని గుర్తుచేశారు. “ఈ ప్రాంతాల్లో వచ్చిన భూకంపాలు భద్రాద్రికి తూర్పు దిశలో కేంద్రాలుండేవి. ఈసారి మాత్రం పశ్చిమ దిశలో భూకంప కేంద్రం ఉంది. సాంకేతికంగా చూస్తే.. ఇది ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది..! గోదావరి భూగర్భంలో రెండు ఫలకాలు ఉంటాయి. ఒకటి ఆదిలాబాద్ జిల్లా కడెం ప్రాజెక్టు కింద ఉంటే.. రెండోది కిన్నెరసాని ప్రాజెక్టు కింద ఉంటుంది. ఈ రెండూ భద్రాద్రి వద్ద కలుస్తాయని భావిస్తుంటారు. బస్తర్ ఫలకం ముందుకు-వెనక్కి కదులుతుండడం వల్ల శక్తి విడుదలవుతుంది. ఆ సమయంలో ఎటువైపు ఖాళీ ఏర్పడితే.. ఆ ప్రాంతంలో భూకంపం సంభవిస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో మానవ తప్పిదాలతోపాటు.. ప్రకృతి ప్రకోపం కూడా భూకంపాలకు కారణంగా చెప్పవచ్చు. కడెంలోనూ పిల్లర్ కుంగే అవకాశాలున్నాయి. అప్పట్లో భూగర్భ సర్వే చేయలేదని ప్రభుత్వమే పేర్కొంది. దీనిపై ఇంకా పరిశోధనలు జరగాల్సి ఉంది” అని ఆయన వివరించారు. ఎన్‌జీఆర్ఐ విశ్రాంత శాస్త్రవేత్త నగేశ్ కూడా గోదావరి పరీవాహకాల్లో భూకంపాలకు ఆస్కారముందని పేర్కొన్నారు. భద్రాద్రి డేంజర్ జోన్‌లోనే ఉందని వెల్లడించారు. గడిచిన 56 ఏళ్లలో భద్రాచలం ప్రాంతంలో చిన్నాచితకా కలిపి 199 భూకంపాలు వచ్చాయని సమాచారం ఉందన్నారు.

1969 ఏప్రిల్ 13న పర్ణశాల భూకంపం(5.5 తీవ్రత) ఇప్పటి వరకు పెద్దది కాగా.. చివరిసారి 2018 ఆగస్టు 15న 3.8 తీవ్రతతో నమోదైందని గుర్తుచేశారు.

నేను కూడా భయంతో బయటకొచ్చా

ఉదయం భూమి కంపించగానే నేను కూడా భయంతో భయటకు వచ్చాను. ఆందోళనకు గురయ్యాను. వెంటనే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశా. ఆస్తి, ప్రాణనష్టం జరిగితే.. వెంటనే సమాచారం అందించాలని సూచించా.
- ములుగు కలెక్టర్ దివాకర
హైదరాబాద్ సేఫ్ జోన్

భూకంపాల తీవ్రత తెలుగు రాష్ట్రాల్లో తక్కువగా ఉంటుందని ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్త ఎం.శేఖర్ తెలిపారు. ఈ ప్రాంతాలు సెస్మిక్ జోన్-2, 3లో ఉండడమే ఇందుకు కారణమని వివరించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ జోన్-2లో ఉందని, పెద్దగా ప్రమాదం ఉండదని ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్‌కుమార్ తెలిపారు. భూకంపాలకు ఆకాశ హార్మ్యాలకు సంబంధం లేదని వివరించారు. జపాన్‌లో ఇంతకు మించి హైరైజ్ భవనాలు ఉంటాయని, అయినా.. భూకంపాలను తట్టుకుని, సురక్షితంగా ఉన్నాయని పేర్కొన్నారు. జపాన్ మాదిరిగా ప్రమాణాలతో భవనాలను నిర్మిస్తే.. రిక్టర్ స్కేల్‌పై 8 తీవ్రతతో భూకంపం వచ్చినా.. ఇబ్బంది ఉండదని చెప్పారు. 54 ఏళ్లలో తెలుగు రాష్ట్రాల్లో 12 భూకంపాలు మాత్రమే కాస్త పెద్దవిగా నమోదయ్యాయని ఆయన గుర్తుచేశారు. 5.0 నుంచి 5.9 మధ్య వీటి తీవ్రత ఉందని గుర్తుచేశారు. 1983లో మేడ్చల్‌లో 4.9, 1976లో గండిపేటలో 3.5 తీవ్రతతో భూకంపం వచ్చిందని, చివరిసారి 2001లో బోరబండలో 3లోపు తీవ్రతతో భూమి కంపించినట్లు శేఖర్ వివరించారు. బోరబండ భూకంపం.. వర్షపునీరు ఇంకడం వల్ల వచ్చి ఉంటుందని, భూగర్భంలోని పైపొరల్లో భూకంప కేంద్రం ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని ఎన్‌జీఆర్ఐ విశ్రాంత శాస్త్రవేత్త శ్రీనగేశ్ గుర్తుచేశారు. భవన నిర్మాణ అనుమతులను భూకంప జోన్లకు అనుగుణంగా ఇస్తే.. భవిష్యత్‌లో ఇబ్బందులు ఉండబోవని అభిప్రాయపడ్డారు. అయితే.. ప్రకృతిని కాపాడినంతకాలమే హైదరాబాద్ సేఫ్‌జోన్‌లో ఉంటుందని, గుట్టలను ధ్వంసం చేసినా.. చెరువులను ఆక్రమించినా.. భూగర్భ జలాలను ఇష్టారాజ్యంగా తోడేసినా.. పరిస్థితులు మారుతాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# విద్యార్థులకు సులభ పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలి

## ఐటిడిఏ ప్రాజెక్టు పిఓ





భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 4/ అక్షరం న్యూస్ :గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు గణిత శాస్త్రం మరియు ఇంగ్లీష్ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని వారికి సులభ పద్ధతిలో అర్థమయ్యేలా సంబంధిత లెక్కలకు సంబంధించిన సూత్రాలతో పాటు ఇంగ్లీష్ కూడా అర్థమయ్యే రీతిలో బోధిస్తే పాఠ్యాంశాలు సులభంగా అవగతం చేసుకుంటారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ వేదిక్ మాథ్స్ ఉపాధ్యాయులకు సూచించారు.బుధవారం నాడు బీడీ కళాశాలలో వేదిక్ గణితం బుక్ లెట్స్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ముఖ్యంగా 3,4,5 వ తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రం బోధించేటప్పుడు వారికి సులుభమైన పద్ధతిలో అర్థమయ్యే విధంగా కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు గురించి తెలియజేయడమే కాక ముఖ్యంగా టేబుల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. గణిత శాస్త్రం అంటే పిల్లలు భయపడకుండా చూడాలని. ప్రస్తుతం బేసిక్స్ పై ఏ పిల్లలైతే వెనుకబడి ఉన్నారో వారికి ఈ యొక్క వేదిక్ గణితం ద్వారా భయాన్ని పోగొట్టాలని, అందుకు ఆశ్రమపాఠశాలలోని సహచర ఉపాధ్యాయుల సహకారం కూడా తీసుకోవాలని, ఏ పిల్లలైతే గణితంలో వెనుకబడి ఉన్నారో వారిని గుర్తించి వేదిక్ గణితం ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పిల్లలు తప్పనిసరిగా గణితము, ఇంగ్లీషు పదాలు అర్థం చేసుకోవడమే కాక చదవాలి రాయగలిగాలని అన్నారు. ప్రతిదీ పాఠశాలల్లోనే పిల్లలు అర్థం చేసుకొని నోట్ బుక్ లో రాసుకునే విధంగా చూడాలని, కఠినమైన పదాలు ఏమైనా ఉంటే దానికి సంబంధించింది హోంవర్క్ ద్వారా పిల్లల చేత రాయించుకొని చూడాలని ఏమాత్రం పొరపాటుగా రాసిన దానికి సంబంధించిన విషయాలు వెంటనే పిల్లలకు తెలియజేయాలని అన్నారు. అనంతరం మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీషు గణితం పట్ల రాయడం చదవడం సులభంగా అర్థమయ్యేలా రూపొందించిన ఈ పుస్తకం అన్ని పాఠశాలలకు సరఫరా చేసి దానిలోని అంశాలను పిల్లలకు తెలియజేయాలని అన్నారు. అనంతరం వేదిక్ గణితం డైరెక్టర్ మురా హరి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 22 ఇన్స్టిట్యూషన్లలో ఎస్సీ, ఎస్టీ బీసీ గురుకులాల్లో ఆరవ తరగతి నుండి పిల్లలకు నిర్వహించడం జరిగిందని, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు 12 మంది వేదిక్ గణితం ఉపాధ్యాయులు మరియు ఇద్దరు మానిటరింగ్ చేసుకుంటూ మూడు నెలల పాటు గణిత శాస్త్రంలోని ముఖ్యమైన అంశాలు పిల్లలకి అర్థం అయ్యే రీతిలో బోధించడం జరుగుతుందని, చాలామంది విద్యార్థులలో భయం అనేది పోయి లెక్కలు టెస్టులు పెట్టగా 100 శాతం మంది పిల్లలు పరీక్షలు బాగా రాశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఖమ్మం డిడి విజయలక్ష్మి, వేదిక్ మ్యాథ్స మానిటరింగ్ కోఆర్డినేటర్ అనుముల నిహారిక, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏ టి డి ఓ అశోక్ కుమార్. జి సి డి ఓ అలివేలు మంగతాయారు మరియు వేదిక్ గణితం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతికి హైదరాబాద్ వెళ్లిన కాల్వా సుజాత అభిమానులు..






**ఖమ్మం/వైరా డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమం హైదరాబాదులోని హైటెక్స్ లో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వా సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి వైరా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్
కల్వి సుజాత అభిమాన సంఘం సభ్యులు బస్సుల్లో హైదరాబాద్ తరలి వెళ్లారు .ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య కు వైరా కల్వా సుజాత అభిమాన సంఘం నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సుజాత అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం. కుంజా ధర్మా

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 4 /అక్షరం న్యూస్ :**



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భద్రాచలం నియోజకవర్గ స్థాయి సమావేశం భద్రాచలం బీజేపీ మండల అధ్యక్షులు శ్రీ ములిశెట్టి రామ్మోహన్ రావు అధ్యక్షతన భద్రాచలంలో జరిగింది.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీ కుంజా ధర్మారావు(ధర్మా) ప్రసంగిస్తూ స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు, చేసిన హామీల అమలు అస్పష్టంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొదటగా భద్రాచలం నియోజకవర్గంలో గోదావరి వరదల వలన భద్రాచలం పట్టణంతో పాటు అనేక గ్రామాలు వరదముంపుకు గురవుతున్నాయని అక్కడ కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఇల్లు కట్టిస్తాం అన్నారు.ఆ హామీ అమలు కాలేదు. గోదావరికి ఇరు ప్రక్కల కరకట్ట నిర్మాణం చేస్తాం అని రూ.1000 కోట్లు ప్రకటించారు.వాటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు అన్నారు. అదేవిధంగా ఆంధ్రాలో కలిపిన 5 గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలం నియోజకవర్గంలో కలుపుతామని అన్న హామీ ఇంతవరకు అమలు కాలేదన్నారు.ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలులో ఆరు అబద్ధాలుగా మిగిల్చారని ఎద్దేవా చేశారు.

మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ప్రతి నెల ఇస్తాం అన్న 2500 రూపాయల ఊసే ఇంతవరకు లేదు . రూ.500 కి గ్యాస్ సిలిండర్ పథకం అర్హులందరికీ ఇంకా అందలేదన్నారు. రైతు భరోసా క్రింద ప్రకటించిన రూ.15,000, రైతు కూలీలకి ప్రకటించిన భృతి రూ.12,000, క్వింటా వరికి బోనస్ రూ.500 పూర్తి బోగస్ వాగ్దానాలుగా మిగిలిపోయాయని, అలాగే అరకొరగా అమలు చేసిన రైతు రుణమాఫీ రూ.2,00,000 రైతులకి తీవ్ర అసంతృప్తిని మిగిల్చాయని అన్నారు. అలాగే గృహజ్యోతి పథకం కింద ప్రకటించిన 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందరికీ అందక ఇంకా చీకట్లు నింపుతున్నాయని అన్నారు. నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్ళు నిర్మిస్తామన్నారు కానీ ఇంతవరకు ఒక్క పునాది కూడా వేయలేదన్నారు.యువ వికాసం పథకం కింద విద్యార్థులకు ఇస్తాం అన్న ఐదు లక్షల, విద్యా భరోసా కార్డు ఉత్త మాటలు కింద మిగిలిపోయాయి. ఇంక వృద్ధులకు ఇస్తా అన్న నాలుగు వేల పెన్షన్ ఇంకా ఇవ్వలేదు, ఆస్పత్రులకి ఆరోగ్యశ్రీ బకాయిలు అందలేదు, పేదవాళ్ళకి ఉచిత వైద్య ఫలాలు ఇంకా దక్కలేదన్నారు.ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రేపటినుండి ప్రజా చైతన్య యాత్రలను, బైక్ ర్యాలీలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పీసీ కేశవ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఎస్కే సమీరా, మండల ఉపాధ్యక్షులు అల్లాడ వెంకట సుబ్బారావు, సూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి, యువ మోర్చ మండల అధ్యక్షులు అన్నెం సాయి లక్ష్మణ్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, మండల కార్యదర్శిలు వనమా వెంకన్న, తలసాని శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఆశావాహులలో తెలంగాణ హరిత హోటల్ లో సమావేశం

## భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దం శ్రీరామ్.




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 4/ అక్షరం న్యూస్ :**

భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దం శ్రీరామ్ పిలుపుమేరకు డబుల్ బెడ్ రూమ్ ఆశావాహుల తో భద్రాచలంలోని తెలంగాణ హరిత హోటల్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గద్దం శ్రీరామ్ మాట్లాడుతూ భద్రాచలంలో ఇవ్వబోయే డబుల్ బెడ్ రూమ్ విషయంలో ప్రజలకు ఏ నిబంధన మేరకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇస్తున్నారని వివరాలు తెలియజేయాలన్నారు. భద్రాచలం ఏజెన్సీ ఏరియా అలాగే ఇక్కడ ఎంతో కాలం నుంచి తరతరాలుగా జీవిస్తున్నటువంటి పేదలు వారి పిల్లలు ఉన్నారు మొదటగా వారిని పేద వారిగా గుర్తించాలని, వలస వచ్చిన వారు ఎంతో మంది ఉన్నారు వారికి ఈ ఏరియాలో ఆధార్ కార్డు మార్చకూడదు, అలాగే వారికి డబల్ బెడ్ రూమ్లు ఇల్లు ఇవ్వకూడదు, కరకట్ట పైన ఇళ్ల నిర్మాణం చేస్తే అక్రమంగా ఇళ్ల నిర్మాణం చేసిన వారి పైన చర్య తీసుకోకుండా వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని అధికారులు చూడటాన్ని భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం ఖండిస్తుందన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఏ నియమ నిబంధన ప్రకారం భర్తీ చేస్తున్నారో ఇక్కడున్న అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామసభ ద్వారా తెలపలన్నారు. భద్రాచలంలో పుట్టిన అర్హులైన పేదను గుర్తించి ఇంతకు ముందు ఇంటి స్థలం ఇందిరమ్మ పథకం ఇల్లు పొందని వారిని గుర్తించి ఆ పేదలందరికీ కూడా ఒక యూనిట్ గా చేసి వారి సంబంధించిన పేర్లను లక్కీ డిప్ ద్వారా గ్రామ సభలో నిర్ధారణ చేసి లబ్ధిదారుల ను నిర్ణయించాలని భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం మహిళా అధ్యక్షురాలు నక్క రత్నకుమారి, కార్యదర్శి శాంత కుమార్, కోఆర్డినేటర్ శివ, ఇస్రం రమేష్ బాబు, శ్రీనివాస్, వీరమని, అన్నకుమారి, కళ్యాణి,భవాని, వేణు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు భాస్కర్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి ..

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వాసి, తెలంగాణ ఉద్యమకారుడు మోరే భాస్కర్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భాస్కర్ మృతి తనను ఎంతో కలచివేసిందని పేర్కొంటూ, ఉవ్వెత్తున ఎగసిన తెలంగాణ ఉద్యమ కాలంలో రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటాన్ని ప్రశంసించారు. పార్టీ గర్వించదగిన ఉద్యమకారుడిగా భాస్కర్ సేవలు చిరస్థాయిగా గుర్తింపబడతాయని నామ అన్నారు. భాస్కర్ లాంటి నాయకుడి మృతి కుటుంబ సభ్యులకు, పార్టీకి తీరని లోటు అన్నారు, భాస్కర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# లింగాల జీవమ్మను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/వైరా డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

పెద్ద మునగాల గ్రామం లో అనారోగ్యం తో బాధపడుతున్న లింగాల జీవమ్మ ను పరామర్శించి
మీ కుటుంబముకు అండగా ఉంటానని మనోదర్యము నింపిన కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాసరావు
ఈ కార్యక్రమం లో భైరం బాలరాజు, తలారి ప్రేమ్ చందు, తలారి గురవయ్య, ముళ్లగిరి రత్తయ్య ముళ్లగిరి నాగరాజు కొప్పుల వెంకటి కాలనీ వాసులు
మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వంకు చిత్తశుద్ధి లేదు..

**ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్న పట్టించుకోని ముఖ్యమంత్రి...**
**పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. నామాల ఆజాద్,**
**ఆసుపత్రిలో పాలైన విద్యార్థుల పరామర్శ చేయకపోవడం దుర్మార్గం...**

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

విద్యారంగం అభివృద్ధి పథంలో వెళ్లకుండా విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నటువంటి దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో చోటుచేసుకుందని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ విమర్శించారు.స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మంనగరంలో జరిగిన పిడిఎస్యు ముఖ్యుల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వం కంటే మేలైన పాలన కొనసాగిస్తారని విద్యారంగాన్ని గాడిలో పెడతారని భావిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులను ఆసుపత్రుల పాలు చేస్తున్నటువంటి దుర్మార్గ పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనం అందించకుండా నాసిరకమైన భోజనం అందించడంవల్ల విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారు. కుళ్ళిన కూరగాయలు, నాసిరకమైన సరుకులతో వంటలు చేస్తున్న ప్రభుత్వం సరైనటువంటి పర్యవేక్షణ చేయకుండా నిమ్మకు నీరతనట్లు వ్యవహరిస్తుందన్నారు. సంక్షేమ వసతి గృహాలలో గురుకులాలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంటున్న ప్రజా ప్రతినిధులు కనీసం పర్యటించినటువంటి పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్, విద్యాసంస్థల్లో సమస్యల వల్ల సంవత్సర కాలంలో 48 మంది విద్యార్థులు చనిపోవడం శోచనీయమన్నారు. మధ్యాహ్న భోజనం చార్జీలు కూడా పెంచినటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందన్నారు. విద్యాశాఖ మంత్రిగా రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టినటువంటి పరిస్థితి నుండి తక్షణమే విద్యాశాఖకు మంత్రిని కేటాయించి తప్పుకోవాలన్నారు. ఈ సమావేశంలో పి.డి.ఎస్.యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వి.వెంకటేష్, నాయకులు పృధ్వి, ప్రసాద్, స్టాలిన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తా

## యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్


**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

తిరుమలాయపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని నూతనంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన దూదిమెట్ల వెంకట్ అన్నారు. ఇటీవల ఆలిండియా యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్ లైన్ లో ఎన్నికల్లో 9 మంది యువజన పార్టీ అధ్యక్షుల కుపోటీ పడగా 348 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన దూదిమెట్ల వెంకట్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగా రాష్ట్రం ఇందిరామ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరిస్తూ సోషల్ మీడియా ద్వారా పథకాలను చేరవేస్తూ పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు చేస్తానని ఆయన తెలిపారు ఎంతో నమ్మకంతో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎన్నికకు పరోక్షంగా ప్రత్యక్షంగా సహకరించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు పాలేరులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఎదుగుదలకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎంతో నమ్మకంతో నాపై 348 ఓట్ల మెజార్టీతో గెలిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్ష కార్యదర్శులుగా ఆదినారాయణ, సతీష్ బాబు



**భద్రాద్రి కొత్తగూడెం/భద్రాచలం/ డిసెంబర్ 4 /అక్షరం న్యూస్ :**


భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక సాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ ఆవరణలో జరిగిన డివైఎఫ్ఐ విస్తృస్థాయి జనుల బాడీ సమావేశంలో 15 మందితో నూతన కమిటీని ఎన్నుకోగా పట్టణ అధ్యక్షులుగా ఆదినారాయణ కార్యదర్శిగా దారిశెట్టి సతీష్ బాబు కోశాధికారిగా వాకధాని మురళి తో పాటు 15 మంది నీ పట్టణ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరంతరంగా పోరాటం నిర్వహించేందుకు కార్యక్రమాలు రూపొందించుకుంటామని తెలిపారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా ఒక చిన్న సంస్థల సహకారంతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు రూపొందించి యువతను సత్మార్గంలో పెట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాలకుల అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని పట్టణ వ్యాప్తంగా 20 వార్డులలో యువతీ యువకులు గుర్తించి స్థానిక కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆ కమిటీల ద్వారా స్థానిక సంస్థల పరిష్కారం కోసం నిరంతరం కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వరూప గౌతమి శ్రీ ప్రియ ప్రదీప్ శ్రీను రాజు పృథ్వీ బాబు తదితరులు పాల్గొన్నారు

# ఇండ్లులేని పేదలకు తీపి కబురు...

## ఇందిరమ్మ ఇళ్లపై సర్కార్ కీలక అప్డేట్
## డిసెంబర్ 5న యాప్ ప్రారంభం...
## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రధాన హామీల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం కూడా ఒకటి. తాము అధికారంలోకి వస్తే.. ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చింది. ఖాళీ జాగా ఉన్న పేదల ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. జాగాలేని వారికి జాగాతో పాటుగా.. రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిచనున్నట్లు ప్రకటించారు. ఈ హామీ అమలు కోసం తెలంగాణలోని ఇళ్లులేని పేదలు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంపై రేవంత్ సర్కార్ కీలక అప్డేట్ ఇచ్చింది. డిసెంబర్ మొదటి వారంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ఇది వరకే ప్రకటించిన విషయం తెలిసిందే. సీఎం ప్రకటన నేపథ్యంలో గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు. ఈనెల 5 నుంచి ఇందిరమ్మ ఇళ్ల యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు.



తెలంగాణ వ్యాప్తంగా మొదటి విడతగా 4.5లక్షల ఇళ్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. వీటికోసం ఇప్పటికే.. రూ.3 వేల కోట్లను కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను సైతం నియమించినట్లు తెలిపారు. రాబోయే నాలుగేళ్లపాటు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కొనసాగుతోందన్నారు. అందుకోసం అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని.. ఇందిరమ్మ యాప్‌లో ఎలాంటి లోపాలు, లోటుపాట్లు లేకుండా చూడాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులు ఎవరైనా ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకోవాలని ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు.

# శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి..

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..
## ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రీడలకు ప్రాధాన్యత ఉంది..
## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి.. పతకాలు సాధించాలి..
## బీసీ వసతి గృహ విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందించిన కలెక్టర్..







**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్‌లో రాణిస్తారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో వసతిగృహాల విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతుల ప్రదానంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, విజేతలకు, జ్ఞాపికలు బహుమతులను ప్రదానం చేసి విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖీ ముచ్చటించారు..

మీ అందరికీ అన్నగా చెప్పుతున్న అంటూ కలెక్టర్ మాట్లాడారు.. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలన్నారు. విద్యార్థులను పోటీ ప్రపంచంలో పోటీపడేలా ఉపాధ్యాయులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. బాల బాలికలు ఆత్మవిశ్వాసంతో చదువు పైన శ్రద్ధ పెట్టి లక్ష్యం లో విజయం సాధించాలన్నారు. నేటి తరం విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనన్నారు. పాఠశాల స్థాయిలోనే బాలికలు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. క్రీడా ప్రతిభను బయటి ప్రపంచానికి పరిచయం చేసేందుకు క్రీడా పోటీలను నిర్వహించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, నాకు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులంటే మక్కువ ఎక్కువని తెలిపారు. క్రీడల ప్రాముఖ్యత ఎలా ఉంటుందో తనకు తెలుసునని కలెక్టర్ అన్నారు.

క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. విజేతలకు పతకాలు అందజేసి, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తోటి వారికి సహాయం చేయడమే మాగంటి సూర్యంకి ఇచ్చే నిజమైన నివాళి.
### మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబు
### దుప్పట్లు పంపిణీ చేసిన మాగంటి కుటుంబ సభ్యులు.



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 4/ అక్షరం న్యూస్ :**

ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు అవకాశం ఉన్న మేరకు తోటి వారికి సహాయం పడటమే మాగంటి సూర్యంకిచ్చే నివాళి అని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబులు స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని సాయిబాబా గుడి పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి వృద్ధులకు దివ్యాంగులకు శీతాకాల నేపథ్యంలో షిరిడి సాయిబాబా ఆలయ మాజీ అధ్యక్షులు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యం జ్ఞాపకార్థం దుప్పట్లను పంపిణీ చేసి ఆహార పొట్లాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాగంటి సూర్యం పేరు మీద అన్నదానంతో పాటు వృద్ధులకు దివ్యాంగులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో విద్యాసంస్థను ఏర్పాటు చేసి ఎంతోమంది ఈ ప్రాంత విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన మాగంటి సూర్యం మన మధ్యలో లేకపోయినా ఆయన చూపిన బాటలో పయనిస్తూ ఆన ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతిక్షణం శ్రమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాగంటి సూర్యం మనవడు సాయి సూర్య తో పాటు విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు

## సీఎం కప్'కు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ లు ప్రారంభం

**మహబూబాబాద్ డిసెంబర్.4 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నసీఎం కప్-2024లో పోటీల్లో పాల్గొనడానికి పేర్లను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని ఇందుకు సంబంధించిన వెబ్సైట్ ప్రారంభమైందని, ఈమేరకు గ్రామ, మండల, స్థాయిలో జరిగే ఈ పోటీలు ఏయే తేదీల్లో, ఏయే క్రీడలుజరుగుతాయనే వివరాలను అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో వెల్లడించారు. బుధవారం ఐ.డి.ఓ.సి లోని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆధ్యక్షతన సీ.ఎం. కప్ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ స్థాయిలో ఈ నెల 7, 8వతేదీల్లో, మండల స్థాయిలో 10, 12వ తేదీల్లో, జిల్లా స్థాయిలో 16 నుంచి 21వ తేదీ వరకు పోటీలుఉంటాయని పేర్కొన్నారు. ఆయా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు //హెచ్ పిపిటీ //సీఎంకప్ 2024.తెలంగాణ .గవర్నమెంట్ .ఇన్ లో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఓటీపీ లేకుండా అయితే// హెచ్ హెచ్ //
సీఎంకప్ 2024. తెలంగాణ .గవర్నమెంట్ .ఇన్ /ఓఫ్లైరిజిస్టర్ /156లో నమోదుచేసుకోవాలని సూచించారు. ఈ లింక్ ఈ నెల 6వతేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. క్రీడా సంఘాల బాధ్యులు, పీఈటీ, పీడీలు క్రీడాకారుల వివరాలు పొందుపరచాలని సూచించారు. ఈ సమావేశంలో డి.వై.ఎస్.ఓ జ్యోతి, ఇంటర్ మీడియెట్ అధికారి, మహబూబాబాద్, నెల్లికుదురు, డోర్నకల్, తొర్రూరు మునిసిపల్ కమిషనర్లు, నోముల రవీందర్, శాంత కుమార్, నరేష్ రెడ్డి, వెంకటస్వామి పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

**నిజామాబాద్ ప్రతినిధి డిసెంబర్ 04:**

ర్యాగింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ విశ్వవిద్యాలయంలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం కు ముఖ్యఅతిథిగా హాజరైన ఎల్. రాజా వెంకటరెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాద్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎవరినైనా మానసికంగా, శారీరకంగా, భయభ్రాంతులకు గురి చేస్తే 1997 యాంటీ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం శిక్షకు గురైనచో భవిష్యత్తులో పాస్ పోర్ట్,వీసాల కు అనుమతులు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య సిహెచ్ హారతి అధ్యక్షత వహించాగా ఆడిట్ సెల్ డైరెక్టర్, ఆచార్య గంటా చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ఆచార్య రవీందర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డిచ్పల్లి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ హిందువుల రక్షణకై సంఘీబావ ర్యాలీ...

### ఎవిలియన్ గ్రౌండ్ నుండి సర్దార్ పటేల్ స్టేడియం వరకు..

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)

ఇటీవలే బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు అత్యాచారాలు , హింసాత్మక ఘటనలు ప్రతిరోజూ జరుగుతున్నాయి . గత 50 సంవత్సరాలుగా బంగ్లాదేశ్ లో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని మతాల ప్రజలకు సేవలందిస్తున్నఇస్కాన్ దేవాలయాలపై , హిందువులపై దారుణ మారణ కాండను చేస్తూ ఇస్కాన్ స్వామీజీని అరెస్టు చేసి జైలుకు పంపారు . బంగ్లాదేశ్ లోని హిందువులకు సంఘీభావం తెలుపుతు వారి రక్షణ కోసం , హిందూ ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన , ర్యాలీ నీ పెవిలియన్ గ్రౌండ్ నుండి సర్దార్ పటేల్ స్టేడియం వరకు నిర్వహించరు . బంగ్లాదేశ్ లోని హిందువులను రక్షించాలని ఖమ్మం లోని హిందూ సంఘాలు విజ్ఞప్తి చేయడం జరిగింది . ఇట్టి నిరసన ప్రదర్శన లో కాటేపల్లి లక్ష్మినారాయణ , బోనాల రామకృష్ణ , కీసర జయపాల్ రెడ్డి , తాండ్ర వినోద్ రావు , శీలం పాపారావు , నేరెళ్ళ శ్రీనివాస్ , సురేఖ , రాజ్యలక్ష్మి , పోతుల చంద్రశేఖర్ , సందీప్ , మోహన్ కృష్ణ మరియు ఇస్కాన్ ప్రతినిధులు , శ్రీ జీవదాసజీ వికాస తరంగిణి ప్రతినిధులు, ధార్మిక, ఆధ్యాత్మిక, భజన సంఘాలు ప్రతినిధులు, అన్ని హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు .




## పశు వైద్య కళాశాల ఆధ్వర్యంలో రాగంపేట పశు వైద్య శిబిరం విజయ వంతం

### -370 పశువులకు చికిత్స అందచేసిన యూనివర్సిటీ డాక్టర్లు,పశువైద్య విద్యార్థులు



**చొప్పదండి/ కరీంనగర్,డిసెంబర్ 04 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం రాగంపేటలోబుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పి.వి.నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం కోరుట్ల కళాశాల ప్రొఫెసర్లు,పశువైద్య విద్యార్థులు 370 అవులు, గేదెలు, మేకలు, గొర్రెలకు చూడి నిర్ధారణ, పునరుత్పత్తి సమస్యలు, పొదుగు వాపు, గొర్రెలకు సర్రా వ్యాధి గాలి కుంటు టీకాలు, ఇచ్చి చికిత్స అందచేయడమే కాకుండా మైక్రోస్కోప్ సహాయం తో అవసరమైన పశువులకు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు నట్టల మందులు, గర్భస్థ మందులు బలవర్ధక ఖనిజ లవణాల మిశ్రమం, గడ్డి మొక్కలు అందించి పశువుల పెంపకంలో రైతులకు మెలుకువలు తెలియ చేసారు. రాగంపేట గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన డాక్టర్ అంబిక , డాక్టర్రామకృష్ణలకు రాగంపేట తాజా మాజీ ఎంపీటీసీ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డికృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవ పథకం సమన్వయ కర్తలు డాక్టర్ జి అంబిక, అధ్యాపకులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ విశాల్, 25 మంది వెటర్నరీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు, ఆర్నకొండ పశు వైద్యాధికారి సడిగే రామకృష్ణ, గోపాల మిత్ర శ్రీనివాస్, రాగంపేట తాజా మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మామిడి రాజేశం,గ్రామ కార్యదర్శి అనిల్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది, పశువుల పెంపకం దార్లు, రాచకొండ లచ్చయ్య, దాడి భీమయ్య, దీకొండ లచ్చయ్య పాలమాకుల మునిందర్
తదితరులు పాల్గొన్నారు

## అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ - తోకల శ్రీనివాస్ రెడ్డి



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 04 / అక్షరం న్యూస్ :**

కాంగ్రెస్ అమలు కానీ హామీలను ఎన్నికల ప్రచారం చేసి నేడు వాటిని అమలు చేయకపోవడం సిగ్గు చేటని రాజేంద్రనగర్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని వెల్లడించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని నార్సింగి, మణికొండ మున్సిపాలిటీ ప్రాంతంలో బీజేపీ పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి బీజేపీ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ఆరు గ్యారంటీలు 66 హామీలు నెరవేర్చకుండా వేడుకలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. ఇచ్చిన హామీలను పనులు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 6 గ్యారంటీలు అమలు చేస్తామని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని హామీలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే భాజపా ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్ గౌడ్, వై.శ్రీధర్, పి.మల్లేష్ యాదవ్, కే.నరేందర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెల్ల మహేందర్, ఎం.కొమురయ్య, మహా లింగం గౌడ్, లక్ష్మీ నారాయణ, ఎం.నగేష్, మహేష్ యాదవ్, భిక్షపతి యాదవ్, ఎస్. విజయ్ కుమార్, బీరప్ప, శ్వేతా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనితా దేవి, శేఖర్ ముదిరాజ్, నర్సయ్య, చారి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

**భద్రాచలం డిసెంబర్ 04.(అక్షరం న్యూస్)**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమం పాఠశాలల్లో మరియు జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్య పరంగా పిల్లల బేస్ లెవెల్ పునాది గట్టిగా ఉండాలంటే సులభంగా వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం భద్రాచలంలోని బీఈడీ కళాశాలలో ఏపీఎస్ జిపిఎస్ ఉద్దీపకం వర్క్ బుక్స్ పై ఇంగ్లీష్ మీడియం లో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలిగించి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలో జిపిఎస్ పాఠశాలల్లో ఇంగ్లీష్ ప్రవేశపెట్టినందు న విద్యార్థులకు కనీస సామర్థ్యాలు అర్థమయ్యే రీతిలో ఈ ఉద్దీపకం వర్క్ బుక్స్ రూపొందించడం జరిగిందని అన్నారు. మూడు నాలుగు ఐదు తరగతి పిల్లలకు కనీసం తప్పనిసరిగా గుణకాహారాలు బాగాహారాలు రావాలని అన్నారు. పిల్లల యొక్క విద్య పరంగా నైపుణ్యాలు పెంపొందించడానికి గిరిజన సంక్షేమ శాఖలో పనిచేయుచున్న ఎస్జిటి టీచర్ల ద్వారానే ఈ ఉద్దీపకం పుస్తకంలో రూపొందించడం జరిగిందని అన్నారు. దీనిలోని అంశాలు చాలా సులభంగా విద్యార్థులు అవగాహన చేసుకునే విధంగా ఉన్నాయని 60 రోజుల ఈ యొక్క కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు ఇంగ్లీషు లెక్కలు గురించి తప్పనిసరిగా ప్రతిరోజు నాలుగు గంటలు విద్యార్థులకు నేర్పించాలని, అవసరమైతే ప్రత్యేక తరగతులు తీసుకోవాలని అన్నారు. ఏ పిల్లలైతే చదువు పట్ల వెనుకబడి ఉన్నారో వారిని గుర్తించి బాగా చదివే పిల్లల దగ్గర కూర్చోబెట్టి చెప్పించాలని, మనం పని చేస్తున్నది పిల్లల భవిష్యత్తు కోసం అని మీ సొంత పిల్లల చదువుకు ఎలా శ్రద్ధ చూపుతారో గిరిజన పిల్లలను కూడా మీ సొంత బిడ్డల్లా భావించి వారి విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివించాలని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్స్ చదివించే విధానం పట్ల అలసత్వం ప్రదర్శిస్తే సంబంధిత ఉపాధ్యాయులకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రైమరీ లెవెల్ పిల్లలకు ఉద్దీపకం 60 రోజుల కార్యాచరణలో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా నైపుణ్యాలు పెంచుకోవాలని, హై స్కూల్ పిల్లలకు వంద రోజుల ప్రణాళిక రూపొందించి 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులతో పాసయ్యే విధంగా చూడాలని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్స్ సంబంధించిన అంశాలు పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది దానిలోని సారాంశాన్ని పిల్లలకు ఎలా అర్థం అవుతున్నది అన్న ప్రగతిని ప్రతి పది రోజులకు ఒకసారి ఎస్జిటి టీచర్లకు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. గిరిజన విద్యార్థినీ విద్యార్థుల బేస్ లెవెల్ పటిష్ట పరచడానికి ఈ ఉద్దీపకం బుక్స్ రూపొందించి మినిస్టర్, శాసనసభ్యులు, ఉన్నత అధికారులతో ఆవిష్కరించి గిరిజన పిల్లల విద్య పట్ల అనుసరిస్తున్న విధి విధానాలను ఒకరు ఎంతో సంతోషించారని, దీనిని దృష్టిలో పెట్టుకొని సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని తప్పనిసరిగా ఈ వర్క్ బుక్స్ ను పూర్తిస్థాయిలో పిల్లలకు చదవడం రాయడం అవగాహన కలిగించాలని, ఎవరైనా ప్రముఖులు పాఠశాలలకు ఆకస్మిక తనిఖీలకు వచ్చినప్పుడు ప్రతి పిల్లవాడు వారు అడిగిన ప్రతి ప్రశ్నకు జవాబు ఇచ్చేలా పిల్లలను తీసిదిద్దాలని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్స్ ను ముందుగా ఉపాధ్యాయులు నేర్చుకొని పిల్లలకు నేర్పించాలని అన్నారు. ఉద్దీపకం అనే పదములో అర్థం ఏమిటంటే దీపం అంటే విద్యార్థి ఉద్దీపకం అంటే ఉపాధ్యాయుడు దీపమును వెలిగించి అది ఆరిపోకుండా చూడవలసిన బాధ్యత మీదేనని ఆయన అన్నారు 60 రోజుల ప్రణాళికలో తప్పనిసరిగా అందరూ ఐకమత్యంగా ఉండి గిరిజన విద్యార్థిని విద్యార్థులకు విద్యాభివృద్ధి కోసం కంకణం కట్టుకొని వారి భవిష్యత్తును బంగారు బాటలో పయనించేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఏ సి ఎం ఓ లు రమణయ్య, శ్రీరాములు, ఏటీడీవోలు జహీరుద్దీన్, చంద్రమోహన్, అశోక్ కుమార్, సత్యవతి, రాధమ్మ, సిఆర్పిలు రఘునందన్ సింగ్, శంకర్, రాంబాబు, మోతిలాల్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు మరియు ఏపీఎస్, జిపిఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి





## కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -04(అక్షరం న్యూస్**

పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధిముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి అన్నారు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శాస్త్ర చికిత్స తీసుకున్న వారికి మందు ఖర్చుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం వారి ఆధ్వర్యం లోఅ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి పంపిణీ చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఎన్నడు లేని విధంగా ప్రజా ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుంది అన్నారు మండలం లోని వివిధ గ్రామాలకు వచ్చిన . 42 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసారు పేద మధ్య తరగతి ప్రజలకు రు 22 లక్షల రూపాయల వరకు లబ్ధి చేకూరింది అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పాలనలో గత సంవత్సర కాలంలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా రు.800 కోట్ల రూపాయలకు పైగా ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల ద్వారా పేద ప్రజలకు లబ్ద చేకూర్చడం జరిగిందిఅన్నారు.పేద ప్రజల ఆరోగ్య భద్రతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని అన్నారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు గురయ్యే ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా సహాయం అందుతుందని, అర్హులైన వారు సహాయాన్ని పొందాలని కోరారు. ఇబ్బందులతో ఉన్న మాకు ఆర్థిక చేయూత నిచ్చిన ముఖ్య మంత్రికి లబ్ధిదారులు, కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ ఎంపిటిసిలు ఎస్సీ,బిసి సెల్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు నసుయ్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు..

# పోలీసుల పట్లప్రజలకు నమ్మకం కలిగించాలి





## ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

## వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబరు 04:**

పోలీసులపై ప్రజలకు పూర్తి నమ్మకాన్ని కలిగించే విదంగా విధులు నిర్వర్తిస్తు పోలీస్ స్టేషన్ కు తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరిం చాలని వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా జనగామ జిల్లా రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ను సీపీ అంబర్ కిషోర్ ఝా బుధవారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీకి పోలీసు అధికారులు మొక్కలు అందజేసి స్వాగతం పలుకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ రికార్డులను, పోలీసుల పని తీరును నిశితంగా పరిశీలించారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులు వాటికి సంబంధించిన దర్యాప్త వివరాలను ఎస్ఐ డి.నరేష్ ను అడిగితెలుసుకున్నారు. అనంతరం సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య సత్వరమే పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని




కలిగించాల్సిన అవసరం ఉందని, అందుకు పోలీసులు వృత్తి నిబద్ధతతో నిజాయితిగా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్. ట్రైనీ ఐపీఎస్ మానాన్ భట్, స్టేషన్ ఘనాపూర్ ఏసీపీ భీంశర్మ, ఎస్ఐ డి.నరేష్, ట్రైనీ ఎస్ఐ సోని. ఏఎస్ఐఐ కట్టమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి మంజూరు

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -04(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలానికి చెందిన కే మంజుల అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు రు 2,50,000 రూపాయలు మంజూరు చేయించారు .అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.12670/CMRF-LOC/2024. Dated:02-12-2024

To
The Director,
M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the Sri Srinivas Aadi , Hon'ble Vemulawada - Govt WHIP, dt.:02-12-2024

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Smt. K. Manjula, W/O Sri. K. Thirupathi, H.No:1-70, Mustabad,Rajanna Sircilla,Dist. to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000 (Rupees Two Lakh Fifty Thousand Only) to undergo ANY OTHER AILMENT WHICH REQUIRES ADMISSION AND IMMEDIATE ATTENTION.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment and thereafter furnish the bills for reimbursment of actual expenditure or above assured amount, whichever is less.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
Sri Srinivas Aadi ,
Hon'ble Vemulawada - Govt WHIP

Copy to:
Smt. K. Manjula,
W/O Sri. K. Thirupathi,
H.No:1-70, Mustabad,Rajanna Sircilla,Dist.

# అక్రమ ఇసుక రవాణా

## -ఇద్దరు వ్యక్తులు అరెస్టు. రిమాండ్




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -04(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు రిమాండ్.తరలించినట్లు ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ ఒక ప్రకటన లో తెలిపారు ..మండలము లోని పోతుగల్, సేవాలాల్ తండాకు చెందిన రమావత్ రాజు, లకావత్ అరుణ్ లు మంగళవారం రాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న ఒక ట్రాక్టర్ పట్టుకొని వారిద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఇసుక రవాణా జరుగుతున్నట్టు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు

# కరాటే లో విశ్వ భారతి విద్యార్థులకు బంగారు పథకాలు......

## నేషనల్ లెవెల్ పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన ఎన్టీపీసీ విద్యార్థులు




**జ్యోతి నగర్ డిసెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో భాగమైనటువంటి నవోదయ హై స్కూల్, విశ్వ భారతి హై స్కూల్ విద్యార్థులు ఒకేనోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో పూణేలో జరిగినటువంటి 27వ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పలు పథకాలు సాధించారు. ఈ పోటీలలో పాల్గొన్న అందరు విద్యార్థులు కూడా బంగారు పథకాలు, వెండి పథకాలు మరియు సర్టిఫికెట్స్ సాధించడం జరిగింది...విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో సబ్జెక్టు తో పాటుగా పిల్లలకు అన్ని రకాలుగా ట్రైనింగ్లు ఇస్తూ గోదావరిఖనిలోని పేరుగాంచిన కరాటే మొండన్న గారి ఆధ్వర్యంలో పిల్లలకు ప్రతిరోజు కరాటే శిక్షణ ఇప్పించడం జరుగుతుంది. ఇప్పటివరకు కూడా రాష్ట్రస్థాయిలో చాలా పప్రాంతాలలో చాలా పోటీలలో పాల్గొని పథకాలు సాధించడం జరిగింది. ఇప్పుడు రాష్ట్రంతో సరిపోకుండా అంత రాష్ట్రీయ పోటీలలో మొదటిసారిగా పాల్గొనడం జరిగింది కరాటే మొండయ్య గారి పర్యవేక్షణలో ఈ పోటీలలో 27వ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు మహారాష్ట్రలోని పూణేలో జరగడం విశేషం మనదేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి విద్యార్థులు రావడం జరిగింది. అందులో మన విద్యార్థులు కూడా పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు ఈరోజు ఉదయం పూనే నుంచి వచ్చిన విద్యార్థులను విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యం మరి కొంతమంది విద్యార్థులు అందరూ కలిసి పిల్లలకు ఘన స్వాగతం చెబుతూ అభినందించారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కూడా పాల్గొని చాలా సంతోషంగా వారి అనుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాలల చైర్మన్ శ్రీ బందారపు యాదగిరి గౌడ్ గారు మాట్లాడుతూ అంతర్ రాష్ట్రీయ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ వారికి మంచి శిక్షణ ఇచ్చిన మాస్టర్ సియాన్ కరాటే మొండయ్య గారిని కూడా అభినందించారు అలాగే ఖర్చుతో కూడుకున్నటువంటి ఈ కార్యక్రమానికి తమ పిల్లలను ఒక వారం రోజులపాటు మాపై నమ్మకం ఉంచి పూణేకి పంపించిన తల్లిదండ్రులను అభినందిస్తూ తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు మొండయ్య ఆధ్వర్యంలో ఇంకా మరెన్నో జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా శిక్షణ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, ఇన్చార్జెస్ జగన్, మధుకర్, అశోక్ మరియు విశ్వ భారతి నవోదయ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..




# ఏబీవీపీ నాయకుల ముందస్తు అరెస్ట్ చేయడం సిగ్గుచేటు

## ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 04 అక్షరం న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి పర్యటన సందర్భంగా జిల్లాలోని ఏబీవీపీ నాయకులు లను అర్థరాత్రి ముందస్తు అరెస్ట్ చేయడం సిగ్గు చేటు అని అన్నారు విద్యరంగ సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అలాగే జిల్లా విద్య అధికారి ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాలలు నేడు మూసి వేసి వాటికీ సంబదించిన పాఠశాల బస్సులను సీఎం మీటింగ్ తీసుకు పోవడం ఏంటి అని ఒక విద్య అధికారి అయి ఉండి ఇలా చేయడం విద్య వ్యవస్థను హెలనీయం అన్నారు ఇలా చేస్తే రానున్న రోజుల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు ఎదురుకొక తప్పదు అని హెచ్చరించారు అరెస్టు అయినా వారిలో పెద్దపల్లి నగర కార్యదర్శి అజయ్ అరెస్ట్ చేసారు

# నిరుపేద ప్రజలకు నిత్యావసరం సరుకుల పంపిణి

## – జీ ఎం ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు




**మెదక్ బ్యూరో, కంగ్టి, డిసెంబర్ 4( అక్షరం న్యూస్):**

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండలంలోని బాన్సువాడ (డి) గ్రామానికి చెందిన చాకలి అంజమ్మ భర్త చాకలి లక్ష్మయ్య కొంత కాలం కింద బలవన్మరణానికి పాల్పడినారు. ఒంటరిగా జీవిస్తున్న బాధిత కుటుంబీకులకు చేయితనిస్తున ఫౌండేషన్ ఛైర్మెన్ గుబ్బిపు మచ్చేందర్ గారి.లి ఆదేశాలతో వారికి నెలకు సరిపడ నిత్యావసర సరుకులను అందించిన ఫౌండేషన్ ప్రతినిథులు శ్రీనివాస్ సాగర్,అనుముల తుకారాం,సాయిరెడ్డి, సురేందర్రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,విట్టల్ రెడ్డి,గుండుచంద్రయ్య మారుతీ,సాయిలు, రాజు తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యేను కలిసిన రాష్ట్ర ఐకేపీ వీవోఏల జేఏసీ అధ్యక్షురాలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబరు 04:**

స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబును హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర ఐకేపీ వీవోఏల యూనియన్ జేఏసీ అధ్యక్షురాలు మినుముల పద్మావతి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు మినుముల యాదవ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యమకారుడు మోరే భాస్కర్ పార్థీవదేహానికి నివాళులర్పించిన డీజేయూ నేతలు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.04/ అక్షరం న్యూస్:**

తెలంగాణ ఉద్యమకారుడు, మలిదశ ఉద్యమ నేత మోరే భాస్కర్ మ్రతి బాధాకరమని ఆయన మరణం తీరని లోటని డెమోక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్ భద్రాద్రి జిల్లా కన్వీనర్ సీమకుర్తి రామకృష్ణ అన్నారు. శ్వాస సంబంధిత ఇబ్బందితో చికిత్స పొందుతు బుధవారం తుది శ్వాస విడిచిన మోరే భాస్కర్ పార్థివదేహానికి డీజేయూ నాయకులు సీమకుర్తి రామకృష్ణ, చెంగపొంగు సైదులు, అఫ్జల్ పఠాన్, కరాటే మొగిలి, వినోద్, కోటేష్ యాదవ్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భద్రాద్రి జిల్లా నుంచి తెలంగాణ మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, ఇక్కడి ప్రజలను ఉద్యమం వైపు మళ్లించడంలో ఆయన కీలకపాత్ర పోషించాడని, కేసిఆర్ వెంట నడిచి ఉద్యమ సమయంలో జైలు జీవితాన్ని కూడా గడిపారని, కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి జిల్లాలో ఉద్యమాన్ని నడిపించారన్నారు.

# మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా నిఘా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసిన సీఐ బాబూరావు






**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 4(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని డిసెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు జరుగుతున్న మావోయిస్టు వారోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ గారి ఆదేశాల మేరకు సిఐ బాబురావు గంగారం, కొత్తగూడ మండలాల్లో పటిష్టమైన భద్రత మరియు నిఘా ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో భాగంగా ఏజెన్సీలో విస్తృతంగా వాహనాల తనిఖీ, %=ూ% మరియు కల్వర్ట్ చెకింగ్ చేయడం జరిగింది. సంఘవిద్రోహులు మరియు వారి కార్యకలాపాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరించినట్లయితే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఏజెన్సీ యువత మంచి ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలను పొంది తమ జీవితాలను బాగుపరచుకోవాలని సూచించారు. దానికి సంబంధించి ఏ రకమైన సహాయ సహకారాలు అందించడానికైన పోలీస్ శాఖ తమకు ఎల్లవేళలా సహకరిస్తుందని చెప్పారు. ప్రస్తుతం యువత డ్రగ్స్, గాంజా మరియు గుడుంబా లాంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ జోలికి వెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, వాటి బారిన పడకుండా ఉండాలన్నారు. అలాగే స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, మంచి భోజనం అందించడం ద్వారా మరింత మంది విద్యార్థులను విద్యకు చేరువ చేయాలని, ఏజెన్సీలో అక్షరాస్యత పెంపొందేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. తిరుమల గండి గ్రామ యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ చేసిన సిఐ బాబురావు...ఏజెన్సీ యువతలో ఎంతోమంది మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహం లేక మరియు ఆర్థిక వెనుకబాటువల్ల వారు సరైన అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉన్నత అవకాశాలను పొందడానికి పోలీసు వారు ఎల్లవేళలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారని సిఐ బాబురావు గారు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు తిరుమల గండి గ్రామ యువతకు వాలీబాల్ కిట్ ను పంపిణీ చేయడం జరిగింది.

అనంతరం యువతతో వాలీబాల్ మ్యాచ్ ఆడిన సీఐ గారు, గ్రామస్తులతో ముచ్చటించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు శాంతి భద్రతలకు సంబంధించిన మరియు గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సై రవికుమార్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరదీపిక ద్వారా ఆరోగ్య కార్యక్రమాలపై కార్యకర్తలకు అవగాహన

**కరదీపికను విడుదల వేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్: ఎల్. భాస్కర్ నాయక్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /డిసెంబర్.04/ అక్షరం న్యూస్:**

కరదీపిక ద్వారా ఆరోగ్య కార్యక్రమాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ కరదీపిక ను ముద్రించిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమం పై ప్రాధమిక ఆరోగ్య కేంద్ర, వైద్య ఆరోగ్య అధికారులతో కలిసి కరదీపిక విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కరదీపిక గ్రామీణ స్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలకు ఆరోగ్య కార్యక్రమాలను తెలిపేందుకు దోహద పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం. సుకృత, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. బాలాజీ నాయక్, డాక్టర్.స్పందన, డాక్టర్. కళ్యాణ్ ,డిప్యూటీ డెమో ఫైజ్ మోహిఉద్దీన్ పాల్గొన్నారు.

## వాయు కాలుష్యాన్ని నియంత్రిద్దాం....మొక్కలు నటుదాం

**ఆక్సిజన్ శాతం క్షిణించి మానవ మనుగడ పెను ప్రమాదంలో పడే అవకాశం ఉంది : డా.మధువరణ్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.04/ అక్షరం న్యూస్**

ఆక్సిజన్ శాతం క్షిణించి మానవ మనుగడ పెను ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఎన్.సి.డి అధికారి డా.మధువరణ్ పేర్కొన్నారు. డిసెంబర్ 2 నుండి 8 వరకు వాయు కాలుష్య నివారణ పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ....బుధవారం ఆనందఖని పాత కొత్తగూడెం జడ్పిఎస్ స్కూల్ నందు విద్యార్థులకు వాయు కాలుష్య నియంత్రణ గురించి అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడువుతీరిన వాహనాలు వాడటం ద్వారా కాలుష్యం పెరుగుతుందని, చెట్లను నరకడం, వ్యవసాయ అనర్థాలను తగలబెట్టడం , విద్యుత్ అవసరాలకు బొగ్గు మండించడం, పరిశ్రమల నుండి వచ్చే వాయు కాలుష్యం మొదలగు కారణాలవలన గాలి లో స్వచ్ఛత తగ్గిపోయి ఆక్సిజన్ శాతం క్షిణించి మానవ మనుగడకు పెను ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరు మోక్కలను నాటడం ద్వారా, చెట్లను పెంచడం ద్వారా, వాయు కాలుష్యాన్ని నియంత్రించవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమం డా. రాకేష్, హెచ్.ఈ. ఓ రాం ప్రసాద్ , స్కూల్ ప్రిన్సిపాల్ రంజిత్ ,కమల ,రమణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ పదవికి మాజీ మున్సిపల్ చైర్మన్ రాజీనామా



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 4/అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డిపట్టణమాజీ ముని సిపల్ చైర్మన్ కుడుములసత్యనారాయణ బుధవారంతనకౌన్సిలర్ పదవికిరాజీనామాచేశారుతనవ్యక్తిగత కారణాలవల్ల రాజీ నామాచేస్తున్నట్టు ప్రకటించి రాజీనామా ప త్రాన్ని స్థానిక ఆర్డీఓ మన్నెప్రభాకర్ కు అం ద చేశారు అనంతరం విలేకరులతో మాట్లా డుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా అవినీతికి తావులేకుండా నిస్వార్థంగా పని చేసాననిఅన్నారుఎల్లారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాననిఇంటిగ్రేటెడ్ మార్కెట్ బస్ స్టాండ్ పనులు తనహయాంలో నే ప్రారంభమయ్యాయనిచిల్డ్రన్ పార్క్ పట్టణంలో సెంట్రల్ లైటింగ్ 32 కమ్యూనిటీ హాల్ లువైకుంఠధామంవైకుంఠరథం సీసీరోడ్లుపల్లెప్రకృతివనాలుబస్తీదవాఖానాలు వంటిఅభివృద్ధి పనులు తన హయాంలోనే పూర్తయ్యాయని అవినీతికితావు లేకుండా పనిచేసానిఎల్లారెడ్డి పట్టణ అభివృద్ధి కోసం ఎంతో కష్టపడ్డానని తెలిపారు తనకుసహ కరించిన వారందరికీ ఈ సందర్భంగా ఆయ న ప్రత్యేకధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీమాజీచైర్మన్ వెం కట్రాంరెడ్డి మాజీ జడ్పీటీసీసామెల్ తిమ్మా రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు సొసైటీ డైరె క్టర్ గంగారెడ్డి మాజీ ఎంపీటీసీ సంతోష్ వె ల్లుట్ల మాజీ సర్పంచ్ గంటసాయిలు రెపల్లె వాడమాజీ సర్పంచ్ దుద్దులసాయిరాం సం జీవరెడ్డి శంకరయ్య వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా... ఉత్సాహంగా...

**ఆట పాటలతో ఆర్టీసీ ఉద్యోగుల కోలాహలం..**

**ఘనంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల 2వ రోజు కార్తీకమాస వనబోజన మహోత్సవం..**

**వనభోజన మహోత్సవం డిపో మేనేజర్ గా చిరకాల గుర్తింపు ...**

**ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్**




**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

అత్యవసర సేవలు అందించే ఆర్టీసీ ఉద్యోగులందరూ కుటుంబ సమేతంగా ఒకచోట చేరి ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. సతీసమేతంగా ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో కోలాహలంగా రెండు రోజులపాటు గడపటం చిరస్మరణీయమని ఆర్టీసీ ఉద్యోగులు పలకరించుకోవడం గమనార్హం. బుధవారం ఖమ్మం డిపోలో డిపో మేనేజర్ దినేష్ కుమార్ అధ్యక్షతన రెండవ రోజు కార్తీకమాస వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ఖమ్మం డిపో మేనేజర్ గా పనిచేయడం చిరకాలం గుర్తుండిపోయే అనుభూతిని కల్పించిందని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులందరూ ఇదేవిధంగా సుఖ సంతోషాలతో ఉండాలని, వారి సంక్షేమాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. తమ సంస్థ ఎండి సజ్జనార్ ఉద్యోగులందరికీ వనమహోత్సవ కార్యక్రమానికి అవకాశం ఇవ్వడం చాలా సంతోషకరమని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామయ్య, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) ప్రవీణ్ కుమార్, 300 మంది ఆర్టీసీ ఉద్యోగులు, ఆర్టిసి పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కంచె భాస్కర్, కానిస్టేబుల్ ఉష తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి వివాహ ఆహ్వానపత్రిక అందజేసిన చక్రధర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -04(అక్షరం న్యూస్ )**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ముస్తాబాద్ మాజీ సింగిల్ విండో చైర్మన్. పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి తన కుమారుడు అఖిలేశ్వర్ రెడ్డి వివాహం ఈనెల 11న జరగనున్న సందర్భంగా వివాహానికి హాజరుకావాలని సీఎం రేవంత్ రెడ్డికి పెండ్లి పత్రికను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తో కలిసి అందజేశారు.పెళ్లి పత్రిక అందించి వివాహానికి రావాల్సిందిగా కోరారు

## డిసెంబర్.14 న జరుగు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి: బత్తుల రామారావు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.04/ అక్షరం/ లీగల్ న్యూస్:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో డిసెంబర్ 14వ తారీకున (శనివారం) జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బత్తుల రామారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. ఇందులో రోడ్డు ప్రమాద కేసులు, సివిల్ ,చీటింగ్ , చిట్ ఫన్డ్ , భూతగాదాలకు సంబంధించిన కేసులు,వివాహ బంధానికి సంబంధించిన, చిన్నచిన్న దొంగతనం ,ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ , కుటుంబ తగాదాలు ,బ్యాంకు, టెలిఫోన్ , కొట్టుకున్న, సైబర్ క్రైమ్ కేసుల్లో లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా మూసివేసేలా చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# "డెంటల్ చైర్"ని తీసుకువచ్చేది ఎన్నడు..?

**డాక్టర్లు ఉన్నారు కానీ.. డెంటల్ చైర్ లేదు...**

**తిరిగి తీసుకువచ్చేది ఎన్నడు..**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు/ డిసెంబర్-4/ అక్షరం న్యూస్ /**

ప్రభుత్వ ఆసుపత్రులను దేవాలయంగా, వైద్యులను దేవుళ్ళుగా భావించి కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లే స్తోమత లేని నిరుపేద ప్రజలు, అనారోగ్య నిమిత్తం ప్రభుత్వ దవాఖానాలకు వస్తూ, వెళ్తూ ఉంటారు. అదే దిశగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే నిరుపేద ప్రజలకు, మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంగా అడుగులు వేస్తూ ఉంది. అయినప్పటికీ కొన్ని ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో దీనికి భిన్నంగా జరుగుతూ ఉంది. సరైన వసతులు లేక ప్రభుత్వ ఆసుపత్రులకు అనారోగ్యం కారణంగా, వచ్చే సామాన్య, నిరుపేద ప్రజలు వైద్యం అందే విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ తంతు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం కేంద్రంలో ఉన్న వైద్య విధాన పరిషత్ ( సామాజిక ఆరోగ్య కేంద్రం) ఆస్పత్రిలో నెలకొంది. బూర్గంపాడు చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుండి వైద్యం కోసం, పేద ప్రజలు ప్రతిరోజు వస్తూ వెళ్తూ ఉంటారు. ఈ క్రమంలోనే,దంత సమస్యలతో బాధపడుతూ ,వైద్యం కొరకు వస్తున్న ప్రజలకు అక్కడ డెంటల్ చైర్ తో పాటు గా సరేనా పరికరాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కారణంగా, సారపాక ఐటీసీ సంస్థ వారు, దంత వైద్య పరీక్షలు నిర్వహించే విధంగా డెంటల్ చేరితోపాటు కొంత సామాగ్రిని వితరణ చేయడం జరిగింది. అయితే గత కొంతకాలంగా, ఆ డెంటల్ చైర్ ను బూర్గంపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఉపయోగించకుండా, మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ డెంటల్ చైర్ లేక దంత సమస్యలతో బాధపడుతూ, ఆస్పత్రికి వచ్చే రోగులుకు ఇబ్బందికర వాతావరణం ఏర్పడుతుందని, అక్కడికి వచ్చే ప్రజలు వారి బాధను వ్యక్తం చేస్తున్నారు. గతంలో దంత వైద్య పరీక్షలు నిర్వహించే వైద్యులు ఒకరు మాత్రమే ఉండగా, ఇప్పుడు డెంటల్ చైర్ తో పాటు ఆ విభాగానికి చెందిన కొంత సామాగ్రి లేనప్పటికీ, ఏకంగా భద్రాచలం, జూలూరుపాడు, అశ్వరావుపేట, నుంచి ముగ్గురు దంత వైద్య నిపుణులను నియమించి, ఒక్కొక్కరికి నెలకు 50వేల రూపాయలు జీతం ఇస్తూ అలంకారప్రాయంగా ఉంచుతున్నారని మండల ప్రజలు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఆస్పత్రి భవనం వర్షాకాలం వస్తే కురుస్తుంది అనే కారణంతోనే, దంత వైద్య పరీక్షలు నిర్వహించే డెంటల్ చైర్ ని మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించామని, మరల నూతన ఆసుపత్రి భవన నిర్మాణం చేసేంత వరకు ఇదే పరిస్థితి నెలకొంటుందని అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులు చెప్పడం జరుగుతుంది. ఏది ఏమైనా జిల్లా వైద్య శాఖ ఉన్నతాధికారులు, చొరవ తీసుకొని బూర్గంపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంకు డెంటల్ చైర్ ని తిరిగి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్)ఉద్యోగాల ఎంపికలో

## తెలంగాణ అభ్యర్థులకు న్యాయం చేయాలి..

**పదో తరగతిలో గ్రేడ్ పాయింట్ల కారణంగా.. ఎంపికల్లో అన్యాయం జరుగుతోంది**

**మా తెలంగాణ వారికి దక్కాల్సిన పోస్టులు.. ఇతర రాష్ట్రాలకు వెళుతున్నాయి..**

**పున: పరిశీలన చేయాలని ఢిల్లీలో పోస్టల్ శాఖ కార్యదర్శి కి విన్నవించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: తెలంగాణలో గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) పోస్టల్ శాఖ ఉద్యోగాలకు 95శాతం తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక అభ్యర్థులనే ఎంపిక చేయాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కోరారు. ఈ మేరకు ఢిల్లీలో పోస్టల్ శాఖ కార్యదర్శి వందిత కౌల్ కు బుధవారం ఢిల్లీలోని పోస్టల్ శాఖ ప్రధాన కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పదవ తరగతిలో గ్రేడ్ వల్ల జరుగుతున్న నష్టాన్ని వివరించారు. తెలంగాణ (సర్కిల్)లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి.. అనుసరించాల్సిన విధానాలపై పలు సూచనలు చేశారు. స్థానికంగా తెలుగు చదివినవారు అర్హులని, గ్రేడింగ్ విధానం వల్ల తపాలా శాఖ ఎంపికల్లో.. తెలంగాణ వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదని తెలిపారు. పదో తరగతిలో గ్రేడింగ్ కాకుండా.. మార్కులు ఇస్తున్న ఇతర రాష్ట్రాల వారికి ఆ పోస్టులు దక్కుతున్నాయని, గత ఎంపికల్లో ఇలానే జరిగిందని వివరించారు. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో.. 747 మంది తెలంగాణేతరులు ఎంపికయ్యారని తెలిపారు. పున: పరిశీలన చేసి.. మా తెలంగాణ రాష్ట్రంలోని అర్హులందరికీ 95శాతం తపాల శాఖలో ఉద్యోగ అవకాశాలు లభించేలా చూడాలని ఈ సందర్భంగా విన్నవించారు.

# ఉమ్మడి జిల్లాల్లో ద్విచక్ర వాహనాలు దొంగలిస్తున్న... దొంగ అరెస్టు

**6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న 1వ పట్టణ పోలీసులు**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.04/ అక్షరం న్యూస్**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ద్విచక్ర వాహనాలు దొంగతనాలు చేస్తూ దర్జాగా తిరుగుతున్న వ్యక్తిని 1వ పట్టణ పోలీసులు మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. 1వ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ ఎం.కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం..... భద్రాచలం పట్టణానికి చెందిన గుమ్మడి రాజు గత కొంతకాలంగా ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తూ జల్సాలకు పాల్పడుతున్నాడని, సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం రాత్రి బస్టాండ్ సెంటర్లో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనబడిన అతన్ని విచారించగా, పొంతన లేని సమాధానం చెప్పడంతో అతని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని, విచారణలో ఇటీవల కాలంలో ఖమ్మంలో రెండు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 6 ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు నేరం అంగీకరించాడని, అతన్ని అదుపులోకి తీసుకొని 8 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ వివరించారు.

## బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఈవో



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 04:**

మండలంలోని ఖిలాషాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. రమేష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గది, విద్యాలయం పరిసరాలను, స్టోర్ రూంలో భద్రపర్చిన సామాగ్రి, తరగతి గదులను కలియతిరిగి నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి డిఈవో రమేష్ మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాల్సిన అవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో జీసీడీవో గౌసియా బేగం, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునీత, సీఆర్పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు

**నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు...**



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య ,,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ సైదులు నాయక్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు .కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించుకుంటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క అమ్మ ఫౌండేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటూ మంచి నాయకత్వం కలిగిన నాయకురాలుగా జిల్లాలో అందరికీ సుపరిచితురాలుగా పేరుగాంచిన మల్లు నందిని విక్రమార్క కి ప్రత్యేకమైన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో , డిప్యూటీ సీఎం పిఏ శ్రీనివాస్, నరసింహారావు, హతయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో వ్యక్తికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /డిసెంబర్.04/ అక్షరం /లీగల్ న్యూస్ :**

ఫోక్సో కేసులో వ్యక్తికి ఐదు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎఫ్ఎసి ఫోక్సో స్పెషల్ కోర్టు జడ్జి పాటిల్ వసంత్ తీర్పు చెప్పారు. అశ్వాపురం గ్రామానికి చెందిన 12 సం" మైనర్ బాలిక ను తన ఇంటి సమీపంలోని గల సుగ్గల ఉమామహేశ్వరరావు అలియాస్ నాని, బాలిక పిల్లలతో ఆడుకోవడానికి వెళ్లే క్రమంలో 22 అక్టోబర్ 27న బాధితురాలైన మైనర్ బాలికకు ఉమామహేశ్వరరావు టెలిఫోన్ వీడియో ద్వారా బట్టలిప్పి ప్రైవేటు పార్టు చూపించమని మరియు అసభ్యకరం గా ప్రవర్తించగా... బాధితురాలు అరిచి విడిపించుకుని వచ్చిందని, అనంతరం తప్పుడు మెసేజ్లు పెడుతూ, దురుద్దేశంతో వీడియోలు పెడుతున్నాడని బాదిత కుటుంబం ఫిర్యాదు మేరకు అప్పటి అశ్వాపురం పిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ నాగుల్ మీరా ఖాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో ఉమామహేశ్వరరావు పై ఛార్జిషీట్ దాఖలు చేయగా, ప్రాసెక్యూషన్ తరపున ఎనిమిది మంది సాక్షులను విచారించి, సుగ్గల ఉమామహేశ్వరరావు పై నేరం రుజువు కాగా, న్యాయమూర్తి ఐదు సంవత్సరాలు కఠిన కారాగారా శిక్ష మరియు పదివేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రోస్యూషన్ తరపున ఫోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి నిర్వహించారు. కోర్టు లైజాన్ ఆఫీసర్ షేక్ అబ్దుల్ ఘని, మరియు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి సి.ఎం. ఈశ్వర్ లు సహకరించారు.

## గ్రామాల్లో బెల్టు షాపులను మూసి వేయాలి



**జనగామజిల్లా /రఘునాధపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబరు 04:**

గ్రామాల్లో బెల్టు షాపులను మూసి వేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఎం.జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని జీపీ కార్యాలయం ముందు ఉన్న గాంధీ విగ్రహానికి బెల్టు షాపులను మూసి వేయాలని కోరుతూ సీపీఎం నాయకులు బుధవారం మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పొదల నాగరాజు మాట్లాడుతూ ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో పడి బెల్టు షాపులను మూసి వేయకుండ ప్రజల ప్రాణాలతో చెలగాటమడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కడారి ఐలయ్య, శాగ సాం బరాజు, ఎల్లయ్య, మహేందర్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా జక్కుల అనిల్

**ముల్కనూర్లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 04(అక్షరం న్యూస్):**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల యువజన అధ్యక్షునిగా ములుకనూరు గ్రామానికి చెందిన జక్కుల అనిల్ ఎన్నికయ్యారు. ఇటీవల యువజన కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించగా బుధవారం ఫలితాలు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో 961 ఓట్లు సాధించి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి కైవసం చేసుకున్నారు. చిట్యాలి అనిల్ 614 ఓట్లు, బుర్ర రమేష్ 175 ఓట్లు, గుడికందుల రాజు 153 ఓట్లతో ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. పబ్బా అజయ్ 25 ఓట్లు సాధించగా ప్రధాన కార్యదర్శి పదవి సాధించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ మాట్లాడుతూ.. నా గెలుపులో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గజ్జెల రమేష్ కృషి ఉందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడుతానన్నారు.యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల సందర్భంగా ములుకనూరు అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు, బాణసంచా కాల్చి , స్వీట్లు పంపిణీ చేశారు.

# యువతి అదృశ్యం: కేసు నమోదు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 4/అక్షరం న్యూస్:**

యువతి అదృశ్యమైన ఘ టనఎల్లారెడ్డి మండలకేంద్రంలోనిమాచాపూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది ఎల్లారెడ్డి పట్టణ ఎస్ ఐ బొజ్జ మహేష్ తెలి పిన వివరాల ప్రకారంఎల్లారెడ్డి మండలం మాచాపూర్ గ్రామానికి చెందిన బైరం ప్రేమ పెద్ద కూతురు అయిన బైరంవందన(23) గ త మూడుసం వత్సరాలనుండి కామారెడ్డి పట్టణంలోని శిశురక్ష పిల్లల ఆసుపత్రిలో ప నిచేస్తుంది వందనకి గత రెండునెలల క్రిత మే నాగిరెడ్డిపేట్ మండలంరామక్కపల్లి గ్రా మానికి చెందిన వ్యక్తితో నిశ్చితార్థం జరిగిం దితేదీ 2-12-2024 సోమవారం రోజున సా యంత్రం5గంటల ప్రాంతంలో వందన పెళ్లి దుస్తులుకొనుగోలుచేసుకొనిడ్యూటీకి వెళ్తా నని చెప్పిఇంట్లోనుండిబయలుదేరింది తేది 3-12-2024 మంగళవారంకుటుంబ సభ్య లుపెళ్లిపనులనిమిత్తంకామారెడ్డికివెళ్ళి వం దన పనిచేస్తున్న ఆస్పత్రికివెళ్లారు ఆస్పత్రి లో ఆరాతీయగావందనఇక్కడికి రాలేదని ఆస్పత్రి సిబ్బంది తెలిపారువందనకుఫోన్ చేయగాఆమెఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది కం గారుపడ్డ కుటుంబసభ్యులు చుట్టుపక్కల బంధువులదగ్గర వెతికినఆచూకీ లభించలే దు దీంతో కుటుంబసభ్యులుఎల్లారెడ్డి పోలీ స్ స్టేషన్ కుచేరుకునిఫిర్యాదు చేయగా కు టుంబసభ్యుల ఫిర్యాదుమేరకు కేసు నమో దుచేసిదర్యాప్తు చేస్తున్నట్ల ఎస్సై తెలిపారు.

# సీఎంను కలిసిన విఎన్ఆర్



**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 4 అక్షరం న్యూస్**

పెద్దపల్లిలో జరిగిన యువ వికాసం బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ని ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పుష్ప గూర్చి సంబంధించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బస్ సర్వీస్ పున ప్రారంభం పట్ల హర్షం..

**మధిర డిపో మేనేజర్ కు సంగీతం సాయి చంద్ ధన్యవాదాలు.**



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 4( అక్షరంన్యూస్)**

తల్లాడ మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్ మధుర డిపో మేనేజర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మధిర నుంచి పెద్ద కోరుకొండి కలకుడిమా కుర్నవల్లి మీదుగా ఖమ్మం హైదరాబాద్ వెళ్లే సర్వీసులలో ఖమ్మం సర్వీస్ ఇటీవలే రద్దు చేయగా ఉన్న ఒక్క సర్వీస్ తో ప్రయాణికులు విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్ పలుమార్లు మధుర డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి మధిర నుంచి ఖమ్మం సర్వీసులు పున ప్రారంభించారు. ఈ సందర్భంగా మధిర డిపో మేనేజర్ కు, ప్రయాణికులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేసిన సంగీతం సాయిచంద్ కు, ప్రయాణికులు, విద్యార్థులు పలు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ చైతన్య ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులచే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు. .

**ట్రాఫిక్ ఆంక్షలు కచ్చితంగా పాటించాలి ..ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ సాంబ.**



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ కాంక్షను కచ్చితంగా పాటించాలని ఖమ్మం ట్రాఫిక్ ఆర్.ఐ శ్రీ సాంబ అన్నారు. బుధవారం స్థానిక మమతా హాస్పిటల్ రోడ్ నందు గల శ్రీ చైతన్య ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులచే జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు పెరుగుతున్న వాహనాల సంఖ్యలో అనుగుణంగా ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించి రాదన్నారు. సీట్ బెల్టు హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదని హెల్మెట్ లేకుండా నడిపే వాహనదారుల పై చర్యలు తీసుకుంటామన్నారు. పార్కింగ్ చేసేటప్పుడు ఒకే వరుస పద్ధతి పాటించాలని ఆయన సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సరియైన ధ్రువపత్రాలు, లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపినట్లయితే జరిమానా విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయడం కూడా జరుగుతుందని ఆయన విద్యార్థులకు వివరించారు.ట్రాఫిక్ నియమాలను గురించి విద్యార్థులు వాహనదారులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. తరువాత ర్యాలీని చేపట్టి హెల్మెట్ లేకుండా ప్రయాణించే వాహనదారులకు గులాబీ పువ్వు ఇచ్చి ట్రాఫిక్ నిబంధనలు వివరించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నియమాల గురించి ఇతరులకు వివరించడం సామాజిక బాధ్యత అని అన్నారు, కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ. వెంకన్న గారు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ శర్మ, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, ఏడుకొండలు, డీన్స్ రాజశేఖర్ రెడ్డి, కె.వి.ఆర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నందినమ్మ జన్మదిన వేడుకలు

## నందినమ్మ మా తలైవి మా తల్లివి ప్రస్తుత తరానికి -తను ఒక స్ఫూర్తిదాయక నాయకురాలు.. బీపీ నాయక్

**ఖమ్మం/ వైరా డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**





బోనకల్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్కమల్లు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ , సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లుల సంయుక్త ఆధ్వర్యంలో వందలాదిమందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కాంగ్రెస్ కమిటీ నాయకులతో కలిసి వృద్ధాశ్రమంలో మరియు ఖమ్మం బోనకల్ కూడలి లో భారీ అన్నదాన కార్యక్రమంతో పాటు కేక్ కట్ చేసి పలువురికి స్వీట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ ప్రతిరోజు సేవా కార్యక్రమాలు చేస్తూ, పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా అందుబాటులో ఉంటూ మా అందరికీ తల్లి సమానురాలైన నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం అత్యంత సంతోషంగా ఉందని, ఈరోజు మా అందరికీ పండుగ రోజుని, ప్రస్తుత తరానికి తనొక స్ఫూర్తిదాయక నాయకురాలని, మమ్మల్ని అందరినీ నడిపించేటప్పుడు తను ఒక తలైవి. మమ్మల్ని అందరినీ ప్రేమించేటప్పుడు తను ఒక తల్లివి అని ప్రజలందరూ చెప్పడం వారి పట్ల ప్రేమ, ఔదార్యాన్ని తెలియజేస్తుంది అన్నారు. రాబోయే రోజుల్లో వారు మరింత చురుకుగా అత్యంత సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల కోసం పోరాటానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుని వేడుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిసిసి కమిటీ సభ్యులు పైడిపల్లి కిషోర్, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, గ్రామ శాఖ అధ్యక్షులు మరీదు శ్రీను, మాజీ సర్పంచ్ సైదా నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భద్ర నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కమిటీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, భట్టి,నందినమ్మ అభిమానులు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంబూరి వారింట పెళ్లి సందడి...

## మంగళ స్థానాలు ఆశీర్వచనాలు..







**ఖమ్మం/ వైరా డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ సభ్యులు నంబూరు రామారావు శ్రీదేవి దంపతుల కుమార్తె రాగ సృజన కు ఈనెల ఆరో తారీకు శుక్రవారం రాత్రి 1.30 నిమిషాలకు శ్రీ హర్ష తో పెళ్లి సందర్భంగా బుధవారం పెళ్లికూతురు చేసి మంగళ స్థానం నిర్వహించారు మంగళ స్థానం ప్రత్యేకతను ఆచార్యులు వివరించారు మంగళ స్థానం అనేది దక్షిణ భారత వివాహాల్లో నిర్వహించబడే ఒక ఆచారం అని దీని అర్థం శుద్ధి చేసి మంగళ స్నానం చేయిస్తారని పసుపు కుంకుమ గంధం కలిపి వధువు ముఖానికి రాసి జుట్టుకు నూనె రాసి స్త్రీలు పుణ్య స్థానం చేస్తారని ఈ ఆచారం వరుడు కోసం అతని సంబంధిత ఇంటిలో కూడా నిర్వహిస్తారని సంపన్నమైన వైవాహిక జీవితం కోసం అన్ని మలినాలను శుద్ధితో కొత్త జీవితాన్ని ప్రారంభించడం ప్రధాని ఆలోచనని తెలిపారు జీవితంలోని అన్ని ప్రతికూలతను కడగటం మరియు కొత్తగా ప్రారంభించడం ప్రధాన ఆలోచనని తెలిపారు ఏదైనా పెళ్లి శుభకార్యాల్లో మనసుకు చాలా ఒత్తిడికి లోనవుతుందని మంగళ స్థానాలతో మనసును శాంతం కలిగించడమే మంగళ స్థానం లక్ష్యమని పురోహితులు వివరించారు అనంతరం స్వగృహంలో ఇంటిని అలంకరించి మంగళ స్థానం కోసం అందమైన వాతావరణంలో సృష్టించి అద్భుతమైన డెకరేషన్ రూపొందించారు ముందుగా తల్లిదండ్రులు నంబూరు రామారావు శ్రీదేవి దంపతులు మంగళ స్థానం చేయించారు అనంతరం బంధుమిత్రులు కుటుంబ సభ్యులు ముహూర్త సమయానికి మంగళస్థానాలు నిర్వహించారు ఆటపాటలతో సంగీత కార్యక్రమం ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం పెద్దలు అతిథులు పెళ్లికూతురు రాగ సృజన కు అభినందనలు ఆశీస్సులు అందజేశారు .కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురలీకృష్ణ వుంద్రు శ్యాంబాబు లగడపాటి ప్రభాకర్ రావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి శ్రీరామనేని రామస్వామి మోహన్ రెడ్డి కాటేపల్లి రామకృష్ణ ఏడు నూతల బుచ్చి రామారావు వనమా విశ్వేశ్వరరావు మణి కుమారి దంపతులు మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు రాయపూడి వెంకటేష్ రజనీ దంపతులు నూకల శ్రీనివాసరావు వాణిశ్రీ దంపతులు నూకల ప్రసాదరావు అన్నపూర్ణ దంపతులు పెనుగొండ ఉపేంద్రరావు సరిత దంపతులు చింతోజు నాగేశ్వరరావు సీత దంపతులు రంగా సత్యనారాయణ వాసవి దంపతులు గజ్జల కృష్ణమూర్తి మణి దంపతులు మిట్టపల్లి శివ నాగభూషణం సత్యవాణి దంపతులు మిట్టపల్లి వెంకటరమణ మధులత దంపతులు మిట్టపల్లి నాగేశ్వరరావు అనురాధ దంపతులు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు స్నేహితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం నంబూరు రామారావు శ్రీదేవి దంపతులు అతిథిలకు పెళ్లి కానుకలు అందించారు.

# చెరకు టన్నుకు ధర రూ 4000 వేల రూపాయలు బోనస్ వేయి రూపాయలు అందించాలి

షుగర్ కెన్ కమీషనర్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా.. బోనస్ తోపాటు యాంత్రీకరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ అందించాలి ..
కేంద్ర ప్రభుత్వం చెరకు ధర నిర్ణయం పాత షుగర్ రికవరీ విధానం ఆధారంగా చేయాలి ..
చెరకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బొంతు రాంబాబు





**ఖమ్మం/వైరా డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

హైదరాబాద్:- రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్నుకు ధర రూ.4,000, మరియు బోనస్ రూ.1000 అందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రైతులు షుగర్ కెన్ కమీషనర్ హైదరాబాద్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అదనపు కమీషనర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో చెరకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవడంతో 2014లో 1.5 లక్షల ఎకరాల విస్తీర్ణం నుంచి 30 వేల ఎకరాల విస్తీర్ణం కి తగ్గిపోయిందన్నారు, 2014 లో 11 షుగర్ ఫ్యాక్టరీలు రన్నింగ్ లో ఉంటే నేడు 7 షుగర్ ఫ్యాక్టరీలు రన్నింగ్ లో ఉండి నెల రోజులు కూడా క్రషింగ్ చేసే పరిస్థితి లేదు అన్నారు, 2023-24 క్రషింగ్ సీజన్లో తెలంగాణ రాష్ట్రం లో 17,24,190 టన్నుల చెరకు 7 ఫ్యాక్టరీల్లో క్రషింగ్ అయిందని టన్ను కు రూ1000 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు లోపు ఇస్తే సరిపోతుంది అన్నారు. తెలంగాణ లో చెరకు సాగు ద్వారా చెరకు ఉప ఉత్పత్తులు వలన రాష్ట్ర ప్రభుత్వం కు 1,000 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని అన్నారు. అందులో 20 శాతం చెరకు రైతులకు ప్రోత్సాహం కింద తిరిగి బోనస్ రూప లో చెల్లించాలని అన్నారు. చెరకు సాగుకు అవసరమైన యాంత్రీకరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ అందించాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వం చెరకు ధరకు షుగర్ రికవరీ 8.5 నుంచి 10.25 పెంచడం వల్ల దక్షిణాది రాష్ట్రాల చెరకు రైతులకు తీరని ఆర్థిక నష్టం వాటిల్లిందని అన్నారు. 8.5 రికవరీ పద్ధతిలో ధర నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చోరవ చేసి దక్షిణాది రాష్ట్రాల ప్రభుత్వాలు సహకారంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత చెరకు పరిశ్రమలు మూతపడ్డుతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉపాధి అవకాశాలు మరింత దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీఎస్ గోపి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, మాదినేని రమేష్, డి బాల రెడ్డి, చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రచ్చా నరసింహారావు, తోటకూర రాజు, యనమద్ది లెనిన్, యనమద్ది రామకృష్ణ, శీలం సత్యనారాయణ రెడ్డి, కళ్యాణపు కృష్ణయ్య, ఐనాల రామలింగేశ్వర రావు, పులి కృష్ణయ్య, మాడపాటి రాజేష్, బి వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్యూటీలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ పై చేయి చేసుకున్న వ్యక్తి కి జరిమానా

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డీసెంబర్.04/ అక్షరం లీగల్ న్యూస్ :**

డ్యూటీలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ చేయి చేసుకున్న వ్యక్తికి జరిమానా విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తీర్పు చెప్పారు. కేసు వివరాల ప్రకారం ...2023 జూలై 16 న కొత్తగూడెం త్రి టౌన్ కానిస్టేబుల్ కె.వేణుగోపాల్ అర్ధరాత్రి డ్యూటీ లో ఉండగా, కొత్తగూడెం రైల్వే స్టేషన్ దగ్గర టీఎస్ - 28-5180 మోటార్ సైకిల్ మీద టేకులపల్లికి చెందిన మాలోక్ అశోక్ రాగా ఆపి బ్రీత్ అనలైజర్ ను పెట్టి ఊదమనగా అందుకు నిరాకరించి, కింద పడవేసి కొట్టగా తలకు బలమైన గాయమై, కుడి చేతి వెలికి గాయలవడంతో, వెంటనే కొత్తగూడెం త్రి టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎమ్.సోమేశ్వర్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో ఎనిమిది మంది సాక్షులను విచారించగా, మాలోత్ అశోక్ పై నేరం రుజువు కాగా , 4000/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను పిడివిడి లక్ష్మి నిర్వహించగా, కొత్తగూడెం కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎస్. కె. ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి బి.రవి లు సహకరించారు.

# ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఐడిసిఎంఎస్ చైర్మన్ కు సన్మానం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 4/అక్ష రంన్యూస్:**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాఐడి సిఎంఎస్ చైర్మన్ బితారాచంద్ నాయక్ బు ధవారం మాజీ జడ్పిటిసికాంగ్రెస్ పార్టీ నా యకుడు షేక్ గయాజుద్దీన్ ఇంటికివచ్చిమ ర్యాదపూర్వకంగా కలిశారు ఈసందర్భంగా ఆయనకుశుభాకాంక్షలుతెలిపి శాలువాతో సత్కరించారు ఈకార్యక్రమ ంలో ఆయన వెం టఎల్లారెడ్డిపట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వినోద్ గౌడ్ నాగిరెడ్డిపేట మాజీజడ్పిటిసి జ యరాజ్ ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు అజహర్ ఖాద్రి తదితరులు ఉన్నారు

# నేడు విద్యుత్తు కు అంతరాయం..



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

వైరా సబ్ స్టేషన్, వైరా టౌన్ -1 ఫీడర్ లో మరమ్మతుల కారణంగా మధిర రోడ్ పరిసర ప్రాంతంలో ఉదయం 9.30నుండి 12.30వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని వైరా విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ పి. సుందర్ కుమార్ తెలిపారు.కావున గృహ, వాణిజ్య, రైతులు ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఏఈ సుందర్ కుమార్ కోరారు.

# కొత్త బస్టాండ్ వద్ద కడుతున్న అక్రమ బిల్డింగ్ లపై చర్యలు తీసుకొండి...



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

ఖమ్మం బైపాస్ రోడ్ పై ప్రభుత్వ నిబంధనలను బేఖాతర్ చేస్తూ కడుతున్న అక్రమ బిల్డింగ్ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తూ ఖమ్మం కమిషనర్ కు సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ మాట్లాడుతూ బైపాస్ రోడ్ వైపు నూతన బస్టాండ్ రావడంతో రోడ్డు వెంట పెద్ద ఎత్తున బిల్డింగ్ లు కడుతున్నారు అని, కానీ కార్పొరేషన్ నిబంధనలు పాటించకుండా అక్రమంగా ఇష్టారాజ్యంగా బిల్డింగ్ లు కడుతున్నారు అని ఆరోపించారు. సెల్లార్ లతో సంబంధం లేకుండా ప్రభుత్వ నిబంధనలను బేఖాతర్ చేస్తూ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. ఇప్పటికే బైపాస్ రోడ్ పై ట్రాఫిక్ జామ్ అవుతుంది అని, ఈ అక్రమ కట్టడాలు ఫలితంగా రాబోయే కాలంలో మరింత ట్రాఫిక్ సమస్య పెరుగుతుందని ఆరోపించారు. అక్రమ కట్టడాలపై కార్పొరేషన్ అధికారులు నిరంతరం పర్యావరణ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు బండారు యాకయ్య, జె వెంకన్న బాబు, సిహెచ్ భద్రం, చిన్న హుస్సేన్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 6న జాబ్ మేళా నిర్వహణ ....

## జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి

**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకుప్రైవేట్ రంగం అయిన మెడ్ ప్లస్ మెడికల్ షాప్, హైదరాబాద్ నందు ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 6న శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ ప్లస్ మెడికల్ షాపులో ఫార్మసిస్ట్ (40) ఉద్యోగ ఖాళీలు, సి.ఎస్.ఏ. (50) ఖాళీలు, జూనియర్ అసిస్టెంట్ (100) ఖాళీలు, ఆడిట్ అసిస్టెంట్ (30) ఖాళీలలో ఉద్యోగాలు భర్తీ చేయుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎంపిక కాబడిన వారికి 12 వేల నుండి 25 వేల రూపాయల వరకు వేతనం, ఉచిత వసతి, సేల్స్ ఇన్సెంటివ్స్ ఉంటాయని, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల డిప్లొమా ఫార్మసీ, బ్యాచిలర్ ఫార్మసీ, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 9346991009 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చొప్పదండి లో భూమి ప్రకంపనం

చొప్పదండి/ కరీంనగర్, డిసెంబర్ 04 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం తో పాటు చొప్పదండి మండలం లో బుధవారం రోజున ఉదయం భూమి ప్రకంపనమునకి గురి అయింది.బుధవారం రోజున ఉదయం ఏడు గంటల ఇరవై అయిదు నిముషాల సమయం లో భూమి అయిదు నుంచి పది సెకన్లు భూమి ప్రకంపనం అయింది.అయితే ప్రజలు మొదలు రోడ్డు మీద ఏదయినా బారీ వాహనం వెళుతుండటం వలన ఇంటిలో గోడ గాని కుర్చీ గాని వైబ్రేట్ అవుతుంది అనున్నారు. అయితే కొన్ని నిముషాలలోనే టీవీ ఛానల్ లలో తెలంగాణా లోని పలు ప్రాంతాల్లో భూమి ప్రకంపనముకి గురి అయిందని వార్తలు రావటం తో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు.అదేవిదంగా ఇంకా ఎక్కువ సేపు భూమి ప్రకంపనానికి గురి అయితే పెద్ద విపత్తు సంభవించేది అని ప్రజలు ప్రజలు చర్చించుకున్నారు. గతంలో ఇదే విధంగా 2006 సంవత్సరములో కూడా చొప్పదండి మండలం లో భూమి ప్రకంపించినట్లు అప్పుడు భూమి కంపించినప్పుడు భూకంపం వస్తుందేమో అని ఇండ్ల నుండి బయటకు వచ్చిన వారు చెప్పుకొచ్చారు.ఏది ఏమయినా మొత్తానికి పెద్ద విపత్తు నుంచి ప్రజలు తప్పించుకున్నట్లు అయింద%అఱ% ప్రజలు అనుకుంటున్నారు.

## సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు

### బిఆర్ విఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరీష్





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 4/అక్షరంన్యూస్:సంక్షేమ హాస్టల్ లపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని బి ఆర్ ఎస్.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరీష్ అ న్నారు బుధవారంఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోని మైనారిటీ ఎస్సీ గురుకుల పాఠశాల లను బుధవారం సందర్శించారు. పాఠశాల విద్యార్థులను వారు ఎదుర్కొంటున్న పరి స్థితులను అడిగి తెలుసుకున్నారు ఈ సం దర్భంగా విద్యార్థులు తమకు మెనూ ప్రకా రం భోజనం అందించడంకాస్మెటిక్ వస్తువు లను అందించడంలేదని తెలిపారుఅనంత రం వారు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంగురుకులాలనునిర్వీర్యం చేయడం కోసంరేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు రాష్టం లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇప్పటి వరకు దాదాపుగా 40 మంది విద్యార్థులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు ఇ ప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే గురుకులాలపై శ్రద్ధ వహించి విద్యార్థుల ప్రా ణాలను కాపాడాలని డిమాండ్ చేశారుఈకార్యక్రమంలో భాను దీపక్ పర్శురాంతోపా టుఎల్లారెడ్డి పట్టణ బారాసా పట్టణ అధ్య క్షుడు అదిమూలం సతీష్ కుమార్ ఎల్లారె డ్డి సొసైటీ అధ్యక్షుడు ఎగుల నర్సింలు నా గం సురేందర్ ఇమ్రాన్ అరవింద్ గౌడ్ మనో జ్ దయాకర్ బర్కతుల్లా ఖాన్ సత్యం తది తరులు పాల్గొన్నారు

## సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం




సంగారెడ్డి / జహీరాబాద్ / కోహీర్ / డిసెంబర్ 4 /అక్షరం న్యూస్

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విచేర్యా గడిలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సురేష్ అధ్యక్షతన బుధవారం జరిగింది. జహీరాబాద్ సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్ శివలింగం కోహీర్ మండల ఎస్ఐ సతీష్ మరియు ట్రైనీగ్ ఎస్ఐలు పాల్గొన్నారు సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగాల పేరుతో డబ్బులు కావాలని చెప్పి ఫోన్లు చేసి మోసం చేస్తున్నారని అలాంటి అపరిచిత ఫోన్లు స్పందించకూడదన్నారు.

## జహీరాబాద్ రైల్వే అభివృద్ధి వేగవంతంగా సాగుతుంది




సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 4 /అక్షరం న్యూస్

మోడీ ప్రభుత్వ హయాంలో రైల్వేల అభివృద్ధి వేగంగా సాగుతోంది. అందులో భాగంగా జహీరాబాద్ కూడా లబ్ధి పొందుతోంది. ఇప్పటికే స్టేషన్ అభివృద్ధితో పాటు ఎలక్ట్రిక్ లైన్ పనులు పూర్తయ్యాయి. ఇప్పుడు జహీరాబాద్ నుంచి తాండూరుకు నేరుగా నూతన రైల్వే లైన్ నిర్మాణం. ఇది వాణిజ్య పరంగా, ప్రజా రవాణా పరంగా ఎంతో ఉపయోగకరమైనది. జహీరాబాద్ అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక శ్రద్ధ కనబరచడం నిజంగా చాలా సంతోషకరమైన విషయంగా జహీరాబాద్ ప్రజలు భావిస్తున్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా రాఘవేంద్ర



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 4 /అక్షరం న్యూస్

ఝరాసంగం మండల్ పరిధిలోని యూత్ కాంగ్రెస్ ఎన్నిక గత కొన్ని రోజుల క్రితం నిర్వహించగా బుధవారం ఫలితాలు వెలువడ్డాయి. కుప్పానగర్ గ్రామానికి చెందిన బి.రాఘవేంద్ర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికల భరిలో దిగిన నుండి తనకు వెన్నుదన్నుగా నిలిచిన మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతరావు పాటిల్, జిల్లా నాయకుడు ఉదయ్ శంకర్ పాటిల్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరియు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తాను అన్నారు.

## ఏమైనార్టీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ రాంరెడ్డి




సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 4 /అక్షరం న్యూస్

జహీరాబాద్ మండల పరిధిలోని అల్గోల్ మైనార్టీ గురుకుల పాఠశాలను రెవెన్యూ డివిజనల్ అధికారి రాంరెడ్డి బుధవారం మధ్యాహ్న సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు .పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని వారిని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ అధికారికి విద్యారిని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థుల ఆహారం అందించే విషయం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వసతి గృహం అధికారులకు ఆదేశాలు జారిచేశారు.వెంటా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బిక్షపతి,తహసీల్దార్ రవీందర్, ఎం ఈ ఓ ఎం. బస్వరాజ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి వసంత తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి వడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 4 /అక్షరం న్యూస్

సంగారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ జలెందర్ స్వామి గారి ఆహ్వానం మేరకు అయ్యప్ప స్వామి వారి పడి పూజ కార్యక్రమంలో సంగారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు స్థానిక శాసనసభ్యులు శ్రీ సీతా ప్రభాకర్ , మాజీ ఆంధ్ర శాసనసభ్యులు చంటి కి మాజీ నారాయణఖేడ్ శాసనసభ్యులు శ్రీ భూపాల్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జైపాల్ రెడ్డి గార్లతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు.

## అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మృతి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -04(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం గన్నే వారి పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాదం మల్లేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి. మండల కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు వారి సంతాపం తెలిపారు కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి ఓదార్చారు.మల్లేశం మృత దేహం మీద కాంగ్రెస్ జెండాను ఉంచిపూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనారోగ్యంతో మృతి చెందిన మల్లేశం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి అన్నారు అతని మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అనిఅన్నారు మల్లేష్ అంతిమయాత్ర లో పాల్గొన్నారు.పలువురు ప్రజాప్రతినిధులు,బంధుమిత్రులు,కాంగ్రెస్ శ్రేణులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్ సి ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్

సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 4 /అక్షరం న్యూస్

వున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ఎస్ సి (ఏబిసిడి) వర్గీకరణను సమర్థిస్తు ఆయా రాష్ట్రలకు వర్గీకరణ అమలు చేసే అవకాశాన్ని కల్పిస్తు గతంలో తీర్పు ఇవ్వడం జరిగింది 04-12-2024 నాడు తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల భహిరంగ విచారణ కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్బర్ అద్వర్యంలో భహిరంగ విచారణ కార్యక్రమమును సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం నందు నిర్వహించారు అంధువల్లన ఎస్సీ (ఏబిసిడి) వర్గీకరణ ఎస్ సి కేటగిరిలో ఉన్న మాల,మాదిగ మరియు (57) ఉప కులాలకు సమానంగా లబ్ధి చేకూరుతుంది అంధునిమిత్తం ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చెయ్యాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది...ఇట్టి కార్యక్రమములో జహీరాబాద్ నియోజకవర్గ వివిధ ధళిత సంఘనాయకులు, దళిత ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,ఎం ఆర్ పి ఎస్ జహీరాబాద్ అధ్యక్షులు అబ్రహం మాదిగ,ఎంఈఎఫ్ ప్రెసిడెంట్ రామచందర్,మాజీ జడ్పిటిసి బాస్కర్,నాయకులు డాక్టర్ జాన్ శ్రీకాంత్, తిమోతి, ప్రభాకర్, సన్నీ, సంపత్, హేమానంద్, జయరాజ్,బహుజన సంఘర్షణ సమితి అధ్యక్షులు చింతలగట్టు శివరాజ్,రాజ్కుమార్, నగేష్, సి ఉదయ్ కుమార్, శామ్యూల్, జీవన్ తధితరులు పాల్గొని వినతి పత్రాన్ని అందజేసారు..



## తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా వారాల అజయ్ కుమార్..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 4 ( అక్షరంన్యూస్)

బుధవారం యూత్ కాంగ్రెస్ ఫలితాలలో తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా వారాల అజయ్ కుమార్ ఎన్నిక అనుకున్నారు..ఇంతటి ఘనవిజయం అందించిన యువతి, యువకులకు నన్ను ఎంతో సపోర్ట్ చేసిన సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి కి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కి తల్లాడ మండల 27 గ్రామ పంచాయితీల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికీ పేరు, పేరున నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగునికి దుప్పటి, బట్టలు పంపిణీ



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ డిసెంబర్ 4 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణములోని శ్రీ సత్య సాయి సేవ సమితి సహకారంతో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల పట్టణం 38వ వార్డుకు చెందిన వంద శాతం దివ్యాంగుడైన జొర్రిగా అరుణ్ కుమార్ కు దుప్పటి మరియు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్టల శ్రీకాంత్, శ్రీ సత్య సాయి సేవ సమితి అధ్యక్షులు అన్నల్దాసు రాము, బింగి మురళి పాల్గొన్నారు.

## పలు విద్యాలయాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి శర్మ



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 4 ( అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని బాలభారతి విద్యాలయం బిల్లుపాడు ఉన్నత పాఠశాలల నందు జరుగుతున్న %చీూూ%-2024 పరీక్షను జిల్లా విద్యాశాఖ

అధికారి %జుూూ% శర్మ పరిశీలించారు.అదేవిధంగా బిల్లుపాడు ఉన్నత పాఠశాల లో మధ్యాహ్నం భోజనమును పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎన్ . దామోదర ప్రసాద్ బిల్లుపాడు ప్రధానోపాధ్యాయులు ఏ. జోసఫ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో శబరిమలై పాదయాత్ర విజయవంతం కావాలి

### - సోమ శ్రీనివాస్ గుప్తా



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 04 / అక్షరం న్యూస్ : అయ్యప్ప స్వామి ఆశీస్సులతో శబరిమలై మహాపాదయాత్రను విజయవంతంగా పూర్తి చేయాలని బాబుల్ రెడ్డి నగర్ వాసులు సోమ శ్రీనివాస్ గుప్తా ఆకాంక్షించారు. కాటేదాన్ అయ్యప్ప దేవాలయం నుంచి శబరిమలై మహా పాదయాత్ర చేస్తున్న స్వాములను 32 వ రోజు తమిళనాడు దుండిగల్ చేరుకున్న సందర్భంగా ఆయన కలిశారు. ఈ సందర్భంగా స్వాముల మంచి చెడ్డలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, జగన్, రాజు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## పుప్పాలగూడలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



– మణికొండ బీఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 04 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ డిమాండ్ చేశారు. రూ.45 లక్షల బడ్జెట్ తో పుప్పాలగూడ పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 2019 లో భవనం నిర్మించడానికి శిలాఫలకం వేశారని, కానీ ఇప్పటికీ విగ్రహాన్ని మాత్రం ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రతిమ ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలని, పాత కాలం నుంచి నరసింహ స్వామి గుడి ప్రక్క నుంచి స్మశానవాటికకు వెళ్ళడానికి ఉన్న దారిని తిరిగి ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ మేరకు పుప్పాలగూడ స్థానిక నాయకులు సునీతా రాజ్ కుమార్, గుట్టమీది నరేందర్ ల ఆద్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నవీన్ కుమార్, కుంబగళ్ళ ధనరాజ్, విఠల్, ప్రకాశ్, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, ఉపేంద్రనాథ్ రెడ్డి, నాయుడు, గణేష్, ఏర్పుల శ్రీకాంత్, సుమన్, శ్రీబాబు, నరసింహ, రమేష్, ప్రవీణ్, కిరణ్, ఆరీఫ్, బొడ్డు శ్రీధర్, శ్రీహరి, సురేందర్, నవీన్, మహేష్, వినయ్, శ్రీనివాస్ లతో పాటూ స్థానిక గ్రామస్తులు దాదాపు 150 మంది సంతకాలను సేకరించారు.

# గ్రామీణ ప్రాంతాల్లో కావాల్సిన రోడ్లు, డ్రైయిన్లు, కమ్యూనిటీ హాల్ లను నిర్మించాం

- యువకుల పోరాటంతో సాధించిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురయ్యారు
- సంవత్సర కాలంలో రికార్డ్ స్థాయిలో 55 వేల 143 ఉద్యోగాలను భర్తీ చేశాం
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 4 అక్షరం న్యూస్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్ధిల్లా సీనియర్ బాబు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు మురికి కాల్వ నిర్మాణంతో పాటు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఎంతోమంది ప్రాణ త్యాగం వల్ల సాధించుకున్నారు తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలు నిర్లక్ష్యం చేసినదని ఆయన విమర్శించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం సాయంత్రం జరిగిన యువ వికాస్ మహాసభలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు.గత 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలన్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైందని తాము అధికారంలోకి వచ్చిన యాడాదిలో 50వేల 143 ఉద్యోగ అవకాశాలను కల్పించామని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం ఏర్పడిందని ప్రజా పాలన పేరుతో ప్రజల కోసం పనిచేస్తుందని ఇందులో భాగంగా ఎంతో కాలంగా మార్గం అపరిస్కృతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపిస్తుందని ఆయన తెలిపారు .

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పెద్దపల్లి జిల్లాకు ఇచ్చిన వరాలను గురించి ఆయన తన ప్రసంగంలో తెలియజేశారు . పెద్దపల్లి జిల్లా కేంద్రానికి బస్సు డిపో కలను ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందిపెద్దపల్లి పట్టణ వాసుల కోరిక మేరకు 82 కోట్లతో బైపాస్ రోడ్డు ను మంజూరు చేయడంలో స్థానిక ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారు

లిలి79 కోట్లతో పంచాయతీరాజ్ గ్రామీణ రోడ్ల మంజూరులిలిసింగరేణి సంస్థ ద్వారా 23 కోట్లతో రామగుండంలో అభివృద్ధి పనులు

లిలి51 కోట్లతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆసుపత్రి 100 పడకలకు అప్ గ్రేడ్లిలి26 కోట్లతో నర్సింగ్ కళాశాల పనులకు శంకుస్థాపన చేశాం

లిలిప్రైవేట్ రంగంలో యువతకు ఉపాధి కల్పన కోసం రికార్డు స్థాయిలో పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం

లిలిమంథని పట్టణంలో వ్యాపార వాణిజ్యం పెరిగే దిశగా 125 కోట్లతో మంథని- శివారం మధ్య గోదావరి నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంలిలిప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ శ్రీ పాద్ మార్గ్ నుంచి మంథని పట్టణానికి 162 కోట్లతో 4 లైన్ రింగ్ రోడ్డు నిర్మాణం

లిలి2 కోట్ల 45 లక్షలతో గుంజపడుగులో నూతన పి.హెచ్.సి, 22 కోట్లతో మంథనిలో నూతనంగా 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నాంలిలి7 కోట్లతో రామగిరి ఖిల్లా, మంథని టెంపుల్ సర్క్యూట్ అభివృద్ధి

లిలిమూడు నదులు కలిసే కాళేశ్వరం దేవాలయం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారీ

లిలిగతంలో ఎన్నడూ లేని విధంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాలలో వాటా అందించాం

లిలిసింగరేణి ఉద్యోగులకు సంబంధించి ఇండ్ల స్కీం, పన్నుల విధానం పై కార్యాచరణ అమలు

లిలిచాలా రోజుల పెండింగ్ లో ఉన్న 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ కు సూత్ర ప్రాయంగా అనుమతులు ఇచ్చిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు

లిలిరామగుండంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుతో వ్యాపారాల అభివృద్ధికి అవకాశంలిలిటెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీళ్ళు ఇవ్వాలనే సంకల్పంతో పాలకుర్తి ఎత్తిపోతల పథకం నిర్మించాలిలిలిపోతారం ఎత్తిపోతల పథకం పూర్తి చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.

# ప్రగతి పథంలోకి సిరుల పెద్దపల్లి జిల్లా

- అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో కి
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ముందడుగు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 4 అక్షరం న్యూస్‌బీ

అన్ని హంగుల్లో సిర్ల సంపద కలిగిన పెద్దపల్లి జిల్లా అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ఇన్చార్జి మంత్రి ఉత్తమ రెడ్డి సహాయ సహకారాలతో ముందుకు సాగుతుందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన యువ వికాస మహాసభలో ఆయన ప్రసంగించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాటల్లోనే..సిరుల సింగరేణి.... వెలుగులు జిమ్ముతున్న ఎన్ టి .పి. సి.... వెలుగులు పంచుతున్న టిటిపి రైతులకు అండగా నిలుస్తున్న ఎరువుల కర్మాగారం... మానేరు నదుల సంగమం... అష్ట దిక్కులా శివలింగాలతో వెలిసిన మంత్రాలయ మంథని... రాముడు నడియాడిన రామగిరి ఖిల్లా... ఓదెల మల్లన్న డమరుకం నాదంతో... రైస్ ఇండస్ట్రీ తో అన్నపూర్ణగా ఉన్న పెద్దపల్లి..... రాష్ట్రానికి తాగునీరు సాగునీరు అందిస్తున్న శ్రీపాద ఎల్లంపల్లి... రాష్ట్రానికే కీలకంగా నిలుస్తుంది పెద్దపల్లి జిల్లాలిగతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలులి

లిపెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 461 కోట్లతో పలు అభివృద్ధి పనులు మంజూరులిలిలిప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తూ పెద్దపల్లి జిల్లాలో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు చేస్తున్నాం, దీనికి సంబంధించి బస్టాండ్ సమీపంలో నాలుగు ఎకరాల 31 గుంటల భూమిని ఆర్టీసీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీలి

లిలిగత సంవత్సర కాలంలో 9 మంది ప్రమాదాలలో చనిపోయారులిలిలిప్రమాదాల నివారణకు పెద్ద కాల్వల నుంచి అప్పన్న పేట వరకు 4 లైన్ల బైపాస్ రోడ్డు 82 కోట్లతో నిర్మాణంలి లిలిప్రజలకు భద్రత మెరుగుపరిచే దిశగా పెద్దపల్లి పట్టణంలో మహిళా పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, ఎలిగేడు మంజూరులి

లిలి100 కోట్లతో ప్రతిష్టాత్మకంగా ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణంలిలిలిపెద్దపల్లి పట్టణంలో 5 కోట్లతో గ్రంథాలయ భవనం, 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణంలిలిలిపెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని 51 కోట్లతో 100 పడకలకు అప్‌గ్రేడేషన్లిలిలిఓదెల మండలం రూప్ నారాయణపేట నుంచి జమ్మికుంట వరకు మానేరు నదిపై 80 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంలిలిలి25 కోట్లతో కాల్వ శ్రీరాంపూర్ నుంచి పోత్కపల్లి వరకు, 7 కోట్లతో పి.డబ్ల్యూ.డి రోడ్డు నుంచి వెన్నంపల్లి వరకు, 6 కోట్లతో గర్రెపల్లి నుంచి ఎలిగేడు, 12 కోట్లతో సుగ్లంపల్లి నుంచి దూళి కట్ట వరకు రోడ్డు విస్తరణ పనులులిలిలిజూలపల్లి మండలంలో హుస్సేన్ మియా వాగుపై ఐదు కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంలిలిలిగత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం వహించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు పూర్తి చేసి మౌలిక వసతుల కల్పనకు 10 కోట్ల మంజూరులిలిలి20 కోట్లతో పెద్దపల్లి నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణంలిలిలి3 కోట్ల 15 లక్షలతో తహసిల్దార్ కార్యాలయం, జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణంలి

లిలిగతంలో నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ పురపాలక భవనాన్ని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు వేగవంతం చేసి నేడు ప్రారంభిస్తున్నాంలిలిలి2 కోట్లతో బాలికల జూనియర్ కళాశాల, 3 కోట్ల 25 లక్షలతో కాల్వ శ్రీరాంపూర్ కేజీబీవి అభివృద్ధిలిలిలిపెద్దపల్లి లో పెరుగుతున్న ట్రాఫిక్ నేపథ్యంలో నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరుపెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం సహకరించిన ముఖ్యమంత్రితోపాటు మంత్రులందరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శంషాబాద్‌లో పరాఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ సర్వే

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 04 / అక్షరం న్యూస్ :

విద్యార్థుల అభ్యాసన సామర్థ్యంపై అంచనా కోసం నమూనా ఆధారిత విద్యా సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని శంషాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ అన్నారు.ఈ మేరకు నిర్వహించిన పరీక్షను పకడ్బందీగా నిర్వహించామని తెలిపారు.భారత విద్య మంత్రిత్వ శాఖ,ఎన్సీఈఆర్టీ ఆధ్వర్యంలో పరాఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ (2024), దేశవ్యాప్తంగా నమూనా-ఆధారిత విద్యా సర్వే పరీక్షను బుధవారం చేపట్టారు.ఈ సర్వేలో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్కుడ,తెలంగాణ మోడల్ స్కూల్ పాలమాకుల,ప్రాథమిక పాఠశాల పాలమాకుల,ప్రాథమికోన్నత పాఠశాల చిన్న గొల్లపల్లి పాఠశాలల్లో 3,6,9 తరగతుల విద్యార్థులకు పరాఖ్ నేషనల్ అచీవ్మెంట్ పరీక్ష 2024 చేపట్టారు.అకాడమిక్ ప్రావీణ్యాన్ని మాత్రమే కాకుండా విద్యార్థుల అభ్యసన,అభివృద్ధిని ప్రభావితం చేసే సామాజిక భావోద్వేగా సందర్భోచిత కారకాలను అంచనా వేయడానికి, పాఠశాల విద్యా వ్యవస్థనాణ్యత, ప్రభావాన్ని ఖచ్చితంగా ప్రతిబింబించే డేటాను సేకరించాలని తెలిపారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ వారు ఎంపిక చేసిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లలు, ఎన్సీఈఆర్టీ వారు ఎంపిక చేసిన అబ్జర్వర్లు ఈ పరీక్ష నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ డి.రాంరెడ్డి పరీక్ష నిర్వహణ కోసం అన్ని వసతులు కల్పించారు.స్థానిక మండల విద్యాధికారి లక్ష్మణ్ అన్ని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.పరాఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ (2024), దేశవ్యాప్తంగా నమూనా-ఆధారిత విద్యా సర్వేలో శంషాబాద్ మండల పరిధిలోని పాఠశాలలు ఎంపిక కావడాన్ని హర్షించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కంప్లెస్ హెడ్ మాస్టర్ కిష్టా రెడ్డి,అబ్జర్వర్ రేష్మ,మహేశ్వరి,శ్రీలత,కిషోర్ సింగ్,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## రాజీ మార్గమే రాజ మార్గం..

- రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ టి. రాజగోపాల్
- ఈ నెల 14న నిర్వహించే జాతీయలోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి..
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి
- జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించిన...జిల్లా ప్రధాన న్యాయమూర్తి






ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)

రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ టి. రాజగోపాల్ అన్నారు. బుధవారం జిల్లా కోర్ట్ లోని న్యాయ సేవాధికార సంస్థ హాల్లో ఈ నెల 14న చేపట్టబోయే జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

గత లోక్ అదాలత్ ద్వారా జిల్లాలో 10712 కేసులు పరిష్కరించి, రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని వివిధ కోర్టుల్లో 6277 కేసులు గుర్తించామని, ఇంకా కేసులు గుర్తించి, గత లోక్ అదాలత్ కంటే ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ నెల 14న వివిధ కోర్టుల్లో లోక్ అదాలత్ ప్రత్యేక బెంచ్ లు ఏర్పాటుచేస్తామన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నెరేళ్ల శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన డబుల్ బెడ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పూర్తికాని ఇండ్లకు సంబంధించి నిధుల ప్రతిపాదనలు సమర్పించాలి.. కలెక్టర్

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యాచరణ చేపట్టాలి.. కలెక్టర్..

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్ల పై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్..


ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)

జిల్లాలో నిర్మాణాలు, వసతులు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇందిరమ్మ ఇళ్ల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 135 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి స్థాయిలో, సౌకర్యాలతో లబ్ధిదారులకు అందజేతకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇట్టి ఇండ్లకు గుర్తించిన అర్హుల జాబితా నుండి, దివ్యా%శీ%గులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, నిరుపేద వారు ప్రాతిపదికన జాబితా ఎంపిక చేసి శనివారం లోగా అందజేయాలన్నారు. ఖమ్మం అర్బన్ లో నిర్మాణాలు పూర్తయి కేటాయింపుకు సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 4 ఇండ్లను ట్రాన్సజెండర్లకు ఇవ్వాలని కలెక్టర్ అన్నారు.నిర్మాణాలు పూర్తయి, లబ్ధిదారులకు అందజేతకు సిద్ధంగా ఉండి, అర్హుల జాబితా సిద్ధం కాని ఇండ్లు 470 ఉన్నట్లు, వీటిలో స్వీకరించిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి, జాబితాను రెండు వారాల్లో సమర్పించాలన్నారు.ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, కనీస సౌకర్యాల కల్పన చేయాల్సిన ఇండ్లు జిల్లాలో 635 ఉన్నట్లు, ఇట్టి వాటిలో కనీస సౌకర్యాల కల్పనకు కావాల్సిన నిధులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.జిల్లాలో నిర్మాణాలు పూర్తికాక, వివిధ స్థాయిల్లో ఉన్న నిర్మాణాలు పూర్తికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత నిర్మాణదారులతో మిగులు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. పనులు గ్రౌండింగ్ అయి, పాక్షికంగా నిర్మాణాలు జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు జిల్లాలో 702 ఉన్నట్లు, వీటిని పూర్తికి నిధుల వివరాలు సమర్పించాలన్నారు.ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో రాజేశ్వరి, హౌజింగ్ ఇఇ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రోదయం

## జాట్ మాస్ ఫీస్ట్

### గోపీచంద్, సన్నిడియోల్ ఇంట్రెస్ట్ న్యూస్




టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని బీటౌన్ డెబ్యూ ఇస్తున్నాడని తెలిసిందే. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా ఎస్‌డీజీఎంగా రాబోతున్న ఈ చిత్రానికి జాట్ టైటిల్‌ను ఫైనల్ చేశారు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఇప్పటికే మాస్ ఫీస్ట్ లోడింగ్ అంటూ మేకర్స్ లాంచ్ చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. బుధవారం సాయంత్రం 4:05 గంటలకు ఎక్జయిటింగ్, భారీ అనౌన్స్‌మెంట్ అంటూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బీటౌన్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. రిషి పంజాబి సినిటోగ్రాఫర్ కాగా.. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలపై మేకర్స్ రాబోయే రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు.

## నెత్తుడి పిడికిలి బిగించిన చిరంజీవి

### శ్రీకాంత్ ఓదెలతో సినిమాకు గ్రీన్ సిగ్నల్



ప్రస్తుతం విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి. సోషియా ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగా.. మరోవైపు దసరా ఫేం శ్రీకాంత్ ఓదెలతో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. అలా అప్‌డేట్ ఇచ్చేశారో లేదో..? సినిమా ఉండబోతుందోనని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న అభిమానులకు స్టన్నింగ్ ఫొటోతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్.మెగాస్టార్ చిరంజీవితో పిడికిలి బిగించిన స్టిల్‌ను షేర్ చేశాడు. బ్యాక్‌డ్రాప్‌లో చిరు, శ్రీకాంత్ ముఖాలను కనిపించకుండా.. నెత్తుటితో పిడికిలి బిగించిన స్టిల్‌ను హైలెట్ చేస్తూ తీసిన ఫొటోను ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. సినిమా వయోలెన్స్‌గా (హింసాత్మకంగా) ఉండబోతుందని ట్వీట్ చేశాడు.

## ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ కమ్ బ్రాంచ్ ఆఫీస్ ను ప్రారంభించిన తెలంగాణ ఇ.ఎస్.ఐ. ప్రాంతీయ డైరెక్టర్ గౌమింతంగ్ గాంగ్టే..




ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 4 (అక్షరంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇ.ఎస్.ఐ. కవరేజి కార్మికుల సౌకర్యార్థం ఖమ్మం వెజిటబుల్ మార్కెట్ రోడ్ లోని రాపర్తినగర్ ప్రాంతంలో గల బిఎస్ఎన్ఎల్ భవన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ కమ్ బ్రాంచ్ కార్యాలయాన్ని తెలంగాణ ఇ.ఎస్.ఐ. ప్రాంతీయ డైరెక్టర్ గౌమింతంగ్ గాంగ్టే బుధవారం ప్రారంభించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్మికులు వైద్య, అనారోగ్య, ప్రసూతి, వృత్తిపరమైన ప్రమాదాలు, శాశ్వత వైకల్యం, డిపెండెంట్ ప్రయోజనాలు పొందవచ్చని ప్రాంతీయ డైరెక్టర్ తెలిపారు. బిఎస్ఎన్ఎల్ డిజిఎం డి. శ్రీనివాసరావు, ఇ.ఎస్.ఐ. డిప్యూటీ డైరెక్టర్లు మహేష్ నాదల, మారేంరెడ్డి వినయ్, వేద ప్రకాష్, సూపరింటెండెంట్ డి. రఘునాథ, బ్రాంచ్ మేనేజర్ జి. సాయి కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుష్ప 2కు రాంగోపాల్ వర్మ సెటైర్లు







### ఇండ్లీ కథతో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు

ఏదో ఒక కామెంట్‌తో నెటిజన్లను ఓ వైపు ఆలోచింపజేస్తూనే.. మరోవైపు కొంత అయోమయానికి గురి చేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటాడు రాంగోపాల్ వర్మ. ఈ క్రేజీ డైరెక్టర్ నెట్టింట ఏది పోస్ట్ చేసినా అది ట్రెండింగ్ టాపిక్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. పుష్ప 2 రిలీజ్‌కు ముందు రోజు డిసెంబర్ 4న బెనిఫిట్ షో వేసుకునేందకు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతించాయి. ప్రతీ టికెట్ ధర రూ.800 (జీఎస్టీ లేకుండా)కు పెంచుకునేందుకు అవకాశమిచ్చాయి. సమకాలీన పరిస్థితులపై తనదైన శైలిలో ట్వీట్స్ చేస్తూ వార్తల్లో నిలిచే వర్మ ఇప్పుడు పుష్ప 2 ది రూల్ ధరల పెంపుపై నెట్టింట జరుగుతున్న చర్చ నేపథ్యంలో పుష్ప 2 ఇడ్లీలు.. అంటూ ఓ కథను షేర్ చేస్తూ తనదైన శైలిలో సెటైర్లు వేశాడు. సుబ్బారావు అనే వ్యక్తి ఒక ఇడ్లీ హొటల్ పెట్టి.. ప్లేట్ ఇడ్లీల ధరను రూ.1000గా పెట్టాడు. సుబ్బారావు అంత ధర పెట్టడానికి కారణం, వాడి ఇడ్లీలు మిగతావారి ఇడ్లీల కంటే చాలా గొప్పవని నమ్ముతున్నాడు. కానీ కస్టమర్‌కు సుబ్బారావు ఇడ్లీలు అంత వర్త్ అనిపించకపోతే, అతను సుబ్బారావు హొటల్‌కు వెళ్లడు. దీని వల్ల నష్టపోయేది సుబ్బారావు ఒక్కడే తప్ప, ఇంకెవ్వరూ కాదు. 'సుబ్బారావు ఇడ్లీల ధర సామాన్య ప్రజలకు అందుబాటులో లేదని ఎవరైనా ఏడిస్తే.. అది సెవెన్‌స్టార్ హొటల్ సామాన్యులకు అందుబాటులో లేదని ఏడ్చినంత వెర్రితనం'.. అప్పుడు లగ్జరీ కార్లపై, విలాసవంతమైన భవనాలపై, బ్రాండెడ్ బట్టలపై ఎలాంటి ఏడుపూ ఏడవనోళ్లు సినిమా టికెట్ ధరల మీదే ఎందుకు ఏడుస్తున్నారు..? వినోదం (ఎంటర్‌టైన్‌మెంట్) నిత్యావసరమా? ఇల్లు, తిండి, బట్టలు ఈ మూడింటి కన్నా ఎక్కువ అవసరమా?.. వర్మ చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఎక్కువ రేట్ పెట్టి సినిమా చూడటం అనేది పర్సనల్ ఛాయిస్. మరి దీనిపై నెటిజన్లు, మూవీ లవర్స్ ఎలా స్పందిస్తారనేది చూడాలి.


# ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్యా..

### పవన్‌తో డైరెక్టర్ సుజిత్ ఓజీ సినిమా



ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్యా.. పోకిరి సినిమాలోని ఈ డైలాగ్ ఎంత పాపులర్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చాలా రోజుల తర్వాత ఈ డైలాగ్‌ను మరోసారి గుర్తు చేస్తున్నాడు యంగ్ డైరెక్టర్ సుజిత్. ఏ సినిమా అప్‌డేట్ అయినా షేర్ చేసే ప్లాట్‌ఫాంలలో ప్రత్యేకించి చెప్పుకోవాల్సింది సోషల్ మీడియా. ఇటీవల కాలంలో సాధారణంగా హీరోలు, డైరెక్టర్లు తమ తమ సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేస్తూ అభిమానులను ఖుషీ చేస్తుంటారని తెలిసిందే. అయితే నెట్టింట (ఎక్స్‌లో)అకౌంట్ లేకున్నా సూపర్ క్రేజ్ ఉన్న అతికొద్ది యువదర్శకుల్లో టాప్‌లో ఉంటాడు సుజిత్. రన్ రాజా రన్ సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ తెలుగు దర్శకుడు ప్రభాస్‌తో సాహొ తెరకెక్కించి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు. ప్రస్తుతం పవన్ కల్యాణ్‌తో ఓజీ తెరకెక్కిస్తూ హాట్ టాపిక్‌గా నిలుస్తున్నాడు. మొత్తానికి ఫైనల్‌గా అభిమానులతో నేరుగా టచ్‌లోకి వచ్చేందుకు ట్విటర్‌లోకి ఎంట్రీ ఇచ్చేశాడు సుజిత్. ఎక్స్ అకౌంట్ కవర్‌ఫొటోపై ఓజీ స్టిల్‌ను పెట్టుకొని అభిమానుల్లో నయా జోష్ నింపుతున్నాడు సుజిత్. ఈ సందర్భంగా సుజిత్‌కు గ్రాండ్ వెల్‌కమ్ చెబుతున్నారు మూవీ లవర్స్, నెటిజన్లు. ఇంతకీ ఎక్స్ ఖాతాలో సుజిత్ ఫస్ట్ పోస్ట్ ఏం పెడతాడన్నది మాత్రం సస్పెన్స్‌లో పెట్టేశాడు. ఇదిలా ఉంటే మరోవైపు ఓజీ సినిమాతో ఎప్పుడొచ్చామన్నది కాదు అన్నయ్యా.. బుల్లెట్టు దిగిందా లేదా అనే డైలాగ్‌ను ఫుల్ ఫిల్ చేస్తాడని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్.

## శోభిత.. చైతూ పెళ్లికి గెస్ట్ లిస్ట్‌లో ఉన్నది వీరే...!



అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన పెద్ద కుమారుడు నాగచైతన్య వివాహం ఇవాళ నటి శోభితతో జరగనున్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెట్‌లో వీరి వివాహం పూర్తి సంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నారు. దాదాపు 8 గంటలపాటు పెళ్లి తంతు జరగనున్నట్లు తెలిసింది. ఇక ఈ వేడుకకు అక్కినేని, దగ్గుబాటి కుటుంబాలతోపాటు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు హాజరుకానున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన ఫ్యామిలీతో కలిసి ఈ వేడుకకు హాజరుకాబోతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా అగ్ర కథానాయకులు చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్..ఉపాసన, మహేశ్ బాబు..నమ్రత, ప్రభాస్, లేడీ సూపర్ స్టార్ నయనతార, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సహా పలువురు అగ్ర తారలు, దర్శకులు హాజరుకానున్నారు.

పెళ్లి వేడుకలో భాగంగా ఇటీవలే కాబోయే కొత్త జంటకు హల్దీ వేడుకలు నిర్వహించిన విషయం తెలిసిందే. చై-శోభిత జంటను ఒకేచోట ఉంచి మంగళస్నానాలు చేయించారు. అనంతరం శోభితను పెళ్లి కూతురిగా ముస్తాబు చేసి మంగళహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎరుపు రంగు చీరలో శోభిత మెరిసిపోతున్న ఫొటోలు ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఇక పెళ్లిలో శోభిత బంగారు జరీ వర్క్‌తో కూడిన కాంచీవరం చీరను ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. కాబోయే కోడలికి నాగార్జున ఖరీదైన కారు బహుమతిగా ఇవ్వబోతున్నట్లు తెలిసింది. ఇటీవలే నాగ్ రూ.2.75 కోట్లతో లెక్సస్ లగ్జరీ కారును కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఈ కారును కొడుకు, కోడలికి గిఫ్ట్‌గా ఇవ్వబోతున్నట్లు సమాచారం. దీంతోపాటు బంగారు ఆభరణాలు ఇలా ఖరీదైన బహుమతులు శోభిత కోసం సిద్ధం చేసినట్లు టాలీవుడ్ సర్కిల్ నుంచి టాక్.

## కాదేదీ సంగీతానికి అనర్హం

**దోసె పెనంపై శివమణి ప్రదర్శన**



ప్రఖ్యాత డ్రమ్మర్ శివమణి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఆయనకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. డ్రమ్స్ వాయించడంలో ఆయన రూటే సపరేటు. అందుబాటులో ఉన్న దేని సాయంతో అయినా ఆయన అలవోకగా మ్యూజిక్‌ను వాయించ గలరు. తాజాగా ఆయన దోశ తవాను డ్రమ్స్‌లా మార్చుకుని అందరినీ ఆకట్టుకున్నారు. బెంగళూరులోని ఐకానిక్ సౌత్ ఇండియన్ రెస్టారెంట్ విద్యార్థి భవన్‌ను శివమణి సందర్శించారు. అక్కడ అల్పాహారం ఆస్వాదించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ కిచెన్‌లోకి వెళ్లిన శివమణి.. అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. దోశలు వేసే పెనంపై చిన్న కప్స్ సాయంతో సంగీతం వాయించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. 'శివమణి మ్యూజికల్ దోశ..', 'కాదేదీ సంగీతానికి అనర్హం' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.


## తుది దశకు చేరిన 'ది గర్ల్ ఫ్రెండ్'

**చిత్రటీంకు సుకుమార్ శుభాకాంక్షలు**



రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న ప్రేమకథాచిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'. దీక్షిత్‌శెట్టి కథానాయకుడు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది. త్వరలోనే టీజర్ విడుదల చేయనున్నారు. రీసెంట్‌గా టీజర్ చూసిన అగ్ర దర్శకుడు సుకుమార్ చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. రష్మిక క్లోజప్ షాట్స్, ఆమె హావభావాలు బాగున్నాయని, దర్శకుడు సరైన యాక్టర్స్‌ని సెలక్ట్ చేసుకున్నాడని సుకుమార్ అభినందించారు. ఈ చిత్రానికి కెమెరా.. కృష్ణన్ వసంత్, సంగీతం.. హేషమ్ అబ్దుల్ వాహబ్, సమర్పణ..అల్లు అరవింద్, నిర్మాణం.. గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటైర్టైన్మెంట్స్. ఇదిలావుంటే.. రష్మిక నటించిన తాజా చిత్రం 'పుష్ప-2' ఈ నెల 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. దీంతో పాటు ఆమె హిందీలో ఛావా, సికందర్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

## లక్నో కెప్టెన్సీ రేసులో రిషభ్ పంత్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ ఎవరనే దానిపై ఊహగానాలు చెలరేగుతు న్నాయి. అయితే వేలంతో అత్యధిక ధర పెట్టి రిషభ్ పంత్ (రూ.27 కోట్లు)ను కోనుగోలు చేసిన ఫ్రాంచైజీ.. అతడినే కెప్టెన్ గా చేసే అవకాశముందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ విషయంపై తాజాగా లక్నో యజమాని సంజీవ్ గోయెంకా మనసు విప్పారు. కెప్టెన్సీ విషయంలో అందరూ ఊహిస్తున్న విధంగానే ఉంటుందని, ఎలాంటి సర్ప్రైజ్ లు ఉండబోవని గోయెంకా పేర్కొనారు. ఈనెల మొదటి, రెండు వారం ముగిసేలోపల సారథి నియామకం ఉంటుందని తెలిపారు. మరోవైపు మెగావేలంలో దాదాపుగా తాము అనుకున్నట్లే కొనుగోలు చేశామని తెలిపారు. పంత్ ను దక్కించుకోవడం కోసం ప్రత్యేక వ్యూహాన్ని రూపొందిచుకున్నామని తెలిపారు. ఢిల్లీ క్యాపిటల్స్ యజమాని పార్థ్ జిందాల్ కి పంత్ తో స్నేహ సంబంధాలున్నాయని, అతడిని దక్కించుకోవడం కోసం జిందాల్ వేలంలో ఎంతవరకైనా వెళతారని ఊహించానని పేర్కొన్నారు. అప్పటికే శ్రేయస్ అయ్యర్ ను 26.75 కోట్లకు జిందాల్ కొనుగోలు చేయడంతో.. రైట్ టూ మ్యాచ్ సందర్భంగా రూ.27 కోట్ల ధరను పంత్ కు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మరోవైపు పంత్ తమ ఫ్రాంచైజీతో మరో 10-12 ఏళు ంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సీజన్ లో ఐడెన్ మార్క్రమ్ (దక్షిణాఫ్రికా), మిచెల్ మార్ష్ (ఆస్ట్రేలియా)లలో ఒకరితో కలిసి పంత్ ఓపెనింగ్ చేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# మోకాలికి కట్టు కట్టుకుని కోహ్లీ ప్రాక్టీస్



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్టు గెలిచి టీమిండియా మంచి ఫామ్ లో ఉంది. డిసెంబర్ ఆరు నుంచి జరిగే రెండో టెస్టుకు కూడా సిద్ధమవుతోంది. ఈ టెస్టులోనూ గెలిచి ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ దిశగా మరో అడుగు ముందుకేయాలని భారత జట్టు పట్టుదలగా ఉంది. అయితే తొలి టెస్టులో అద్భుత శతకంతో ఫామ్ లోకి వచ్చిన.. కింగ్ కోహ్లీ మోకాలికి గాయమైందన్న వార్తలతో.. టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. రెండో టెస్టు జరగనున్న ఆడిలైడ్ కు చేరుకున్న భారత జట్టు పూర్తి ప్రాక్టీస్ లో మునిగిపోయింది. రెండో టెస్టు మ్యాచ్‌కు ముందు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మోకాలికి కట్టు కట్టుకుని ప్రాక్టీస్ చేయడంతో భారత క్రికెట్ జట్టు అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ప్రాక్టీస్ సెషన్‌లో విరాట్ మోకాలి నొప్పితో తీవ్రంగా బాధపడినట్లు తెలుస్తోంది. మోకాలి నొప్పి నుంచి తేరుకునేందుకు విరాట్.. వైద్యుల సహాయం కూడా తీసుకోవడం కనిపించింది. దీంతో కోహ్లీకి గాయమైందని.. అతడు రెండో టెస్టుకు అందుబాటులో ఉండడం కష్టమేనన్న ఊహాగానాలు చెలరేగుతున్నాయి. అయితే దీనిపై బీసీసీఐ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై భారత్ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచులో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో సిరీస్‌ను అద్భుతంగా ప్రారంభించాడు.జూలై 2023 తర్వాత కోహ్లీ టెస్ట్ సెంచరీ చేశాడు. "మొదటి ఇన్నింగ్స్‌లో, కోహ్లీ ప్రత్యర్థి బౌలర్లను ఎదుర్కోవడంపై దృష్టి సారించాడు. తన సహజ శైలికి భిన్నంగా బ్యాటింగ్ చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో, అతను తన లయను అందుకున్నాడు. సెంచరీ చేశాడు. కోహ్లీ ఫామ్ కొనసాగితే ఆస్ట్రేలియాకు కష్టాలు తప్పవు" అని పాంటింగ్ వెల్లడించాడు. బీజీటీలో భాగంగా భారత్-ఆస్ట్రేలియా మధ్య ఈనెల 6 నుంచి రెండో టెస్టు ప్రారంభం కానుంది. ఈ టెస్టుకు ముందు కోహ్లీని ఓ రికార్డు ఊరిస్తోంది. ఈ టోర్నీలో అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్‌గా నిలిచేందుకు అతడికి అవకాశం వచ్చింది. బీజీటీలో అత్యధిక సెంచరీలు(9) చేసిన ప్లేయర్‌గా టెండూల్కర్ ఉన్నాడు. కోహ్లీ కూడా 9 సెంచరీలు చేశాడు. మరో సెంచరీ చేస్తే బీజీటీలో అత్యధిక శతకాలు చేసిన ప్లేయర్‌గా కోహ్లీ నిలుస్తాడు. పెర్త్ టెస్టులో ఓడిపోవడంతో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో విభేదాలు ఏర్పడినట్లు తెలుస్తోంది. మ్యాచులో ఓటమికి బ్యాటర్లే కారణమనే భావన బౌలర్లలో ఉందని వినిపిస్తోంది. బ్యాటర్లు, బౌలర్ల మధ్య విబేధాలు ఏర్పడ్డాయని వార్తలు వినిపిస్తున్నాయి. తొలి టెస్టు మూడో రోజు ఆట తర్వాత ఆ జట్టు పేసర్ జోష్ హేజిల్‌వుడ్.. బ్యాటర్ల తీరుపై పరోక్షంగా అసంతృప్తి వ్యక్తం చేశాడు. బ్యాటర్ల వైఫల్యంతోనే ఓడిపోయామని వారు భావిస్తున్నారట.

# టీమిండియా గోల్డెన్ ఆర్మ్ బుమ్రా



ఒకప్పుడు టీమిండియా ఆడుతుందంటే కేవలం బ్యాటర్లను మాత్రమే చూసే కళ్లు... ఇప్పుడు ఆ బౌలర్ కోసం వెతుకుతున్నాయి. ఒకప్పుడు ఓ బ్యాటర్ వచ్చి భారీ సెంచరీ చేసి జట్టును గెలిపిస్తాడులే అని భావించే అభిమానులు... ఇప్పుడు ఆ బౌలర్ ఉంటే చాలు ఎలాగైనా గెలిచేస్తామనే నమ్మకానికి వచ్చేశారు. ఒకప్పుడు బ్యాటర్లను స్టార్లుగా చూసే క్రీడా ప్రేమికులు.. ఇప్పుడు ఈ బౌలింగ్ స్టార్ ను చూసి ఉబ్బితబ్బిబయిపోతున్నారు. ఒకప్పుడు పేస్ పిచ్ చేయాలంటే భయపడే భారత క్యూరేటర్లు.. ఇప్పుడు అతడున్నాడనే ధైర్యంతో నిర్భయంగా పేస్ పిచ్ లను తయారు చేస్తున్నాడు.. ఈ పాటికే మీకు అర్థమై పోయి ఉంటుంది. మనం ఎవరి గురించి మాట్లాడుకుంటున్నామో.. అతనే టీమిండియా స్టార్ పేసర్, పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా( . బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కెప్టెన్ గా.. టీమిండియా పేసర్ గా బుమ్రా రాణించిన తీరుపై ప్రశంసల వర్షం కురుస్తోంది. బుమ్రా లాంటి బౌలర్ మాకు ఉంటే బాగుండు అని ఆస్ట్రేలియా క్రికెటర్లు మాట్లాడుకునే స్థాయికి ఇప్పుడు బుమ్రా ఎదిగేశాడు. " ఇలాంటి మనిషి ఒకడు ఇలా తరంపై నడయాడిన సంగతి.. నమ్మరాదని నమ్మకముందే ముందు తరాలకు చెప్పండి" అని మహాత్మ గాంధీ గురించి అల్బర్ట్ ఐన్ స్టీన్ వ్యాఖ్యానించాడు. ఇప్పుడు కాస్త అటుఇటుగా.. ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశాడు. " తన క్రికెట్ ప్రయాణం ముగిశాక బుమ్రా లాంటి గొప్ప బౌలర్ ను తాను చూశానని.. అతనితో కలిసి క్రికెట్ ఆడానని నా మనవళ్లకు చెప్పుకుంటా" ట్రావిస్ హెడ్ వ్యాఖ్యానించాడు. "క్రికెట్ చరిత్రలోనే అత్యంత గొప్ప బౌలర్లలో ఒకడిగా బుమ్రా తన కెరీర్‌ను ముగిస్తాడు. అతడ్ని ఎదుర్కోవడం ఓ బిగ్ ఛాలెంజ్. అయినా సరే బుమ్రాతో క్రికెట్ ఆడడం నాకు చాలా బాగుంది. బుమ్రాను ఇంకా ఎక్కువసార్లు ఎదుర్కోవాలి. " అని హెడ్ అన్నాడు. మరో క్రికెటర్ స్టీవ్ స్మిత్ కూడా ఇదే అన్నాడు. "బుమ్రాతో కలిసి ఇప్పటికే చాలా మ్యాచులు ఆడా. చాలాసార్లు బుమ్రా బౌలింగ్ నూ కూడా ఎదుర్కొన్నా. కానీ నేను ఎదుర్కొన్న ప్రతీసారి బుమ్రా నాకు కొత్తగానే కనిపిస్తాడు. అతడి బౌలింగ్ ఎదుర్కోవడం ప్రతిసారీ సవాలుగా అనిపిస్తుంది. అతడి బౌలింగ్ శైలి నాకు అస్సలు అంతుచిక్కదు" అని స్టీవ్ స్మిత్ ఇటీవల కామెంట్లు చేశాడు. పెర్త్ టెస్టులో అద్భుత బౌలింగ్?తో టీమిండియాకు బుమ్రా విజయాన్ని అందించాడు. బుమ్రా బౌలింగ్ ను ఎదుర్కోలేక తమ బ్యాటర్లు కకావికలమవుతుంటే కొందరు ఆస్ట్రేలియా అభిమానులు.. బుమ్రా చెకింగ్ చేస్తున్నాడని చిల్లర ఆరోపణలు కూడా చేశారు. కానీ ఇవేమీ బుమ్రా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బకొట్టలేదు. కంగారు గడ్డపై కంగారులను కంగారు పెట్టి భారత్ కు బుమ్రా ఘన విజయం అందించాడు. తొలి టెస్టులో ఆస్ట్రేలియాను 295 పరుగులతో టీమిండియా చిత్తు చేసిందంటే అది బుమ్రా ఘనతే. ఇక డిసెంబర్ ఆరు నుంచి రెండో టెస్టు జరగనుంది. అడిలైడ్ వేదికగా జరిగి ఈ టెస్టు మ్యాచ డే అండ్ నైట్ జరగనుంది. ఈ పింక్ బాల్ టెస్టులో కంగారు బ్యాటర్లకు బుమ్రా నుంచి ముప్పు పొంచి ఉంటుందని మాజీ క్రికెటర్లు అంచనా వేస్తున్నారు. బుమ్రా బంతులను ఎలా ఎదుర్కోవాలో తెలియక ఆసిస్ బ్యాటర్లు తలలు పట్టుకుంటున్నారట. బుమ్రా బంతులను ఎలా ఎదుర్కోవాలనే దానిపైనే కంగారుల ప్రణాళికలన్నీ తిరుగుతున్నాయన్న టాక్ క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది.

# తుది జట్టులో అవకాశం దక్కితే చాలు

- **బ్యాటింగ్ స్థానంపై ఆలోచించడం లేదు**
- **జట్టు ప్రయోజనాల కోసం ఏ స్థానంలోనైనా ఆడుతా**
- **జట్టును గెలిపించేందుకు ప్రయత్నిస్తా**
- **కెరీర్‌లో వేర్వేరు స్థానాల్లో బ్యాటింగ్ చేశాను**
- **కేఎల్ రాహుల్ కీలక వ్యాఖ్యలు**

బ్యాటింగ్ స్థానంపై ఆలోచించడం లేదని, తుది జట్టులో అవకాశం దక్కితే చాలనుకుంటున్నానని టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అన్నాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే పింక్ బాల్ టెస్ట్‌లో ఆతిథ్య ఆసీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో 295 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన టీమిండియా.. పింక్ బాల్ టెస్ట్‌లోనూ అదే జోరు కొనసాగించాలనుకుంటోంది. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్ట్‌కు దూరమైన కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులోకి వచ్చాడు. రోహిత్ శర్మ గైర్హాజరీలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన కేఎల్ రాహుల్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు కఠినంగా ఉన్న పరిస్థితుల్లో 70కి పైగా బంతులు ఎదుర్కొని 26 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో 77 పరుగులతో రాణించాడు. కాన్‌బెరా వేదికగా ప్రెసిడెంట్ ఎలెవెన్‌తో జరిగిన పింక్ బాల్ టెస్ట్‌లో రోహిత్ శర్మ ఓపెనర్‌గా కాకుండా మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేశాడు. దాంతో అడిలైడ్ వేదికగా జరిగే రెండో టెస్ట్‌లో ఓపెనర్‌గా ఎవరు? ఆడుతారా? అనేది సందేహంగా మారింది. ఈ మ్యాచ్ నేపథ్యంలో బుధవారం మీడియాతో మాట్లాడిన కేఎల్ రాహుల్‌ను ఇదే విషయంపై ప్రశ్నించగా.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నాకు తుది జట్టులో చోటు దక్కడమే ముఖ్యం. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎక్కడైనా ఆడేందుకు సిద్దంగా ఉన్నాను. జట్టు ప్రయోజనాల కోసం ఏ స్థానంలోనైనా ఆడుతా. ఓపెనర్‌గా అయినా.. మిడిలార్డర్‌లో ఆడినా జట్టును గెలిపించేందుకు ప్రయత్నిస్తాను. ఇప్పటి వరకు నా కెరీర్‌లో వేర్వేరు స్థానాల్లో బ్యాటింగ్ చేశాను. మొదట్లో కాస్త కష్టంగా ఉండేది. టెక్నిక్ పరంగా కాకుండా.. మానసికంగా కాస్త ఇబ్బంది పడేవాడిని. తొలి 20-25 బంతులు కష్టంగా అనిపించేది. ఇప్పటికీ చాలా సార్లు నేను టెస్ట్‌ల్లో.. వన్డేల్లో విభిన్నమైన స్థానాల్లో బ్యాటింగ్ చేశాను. దాంతో కాస్త మార్పు వచ్చింది. ఇప్పుడు ఏ స్థానంలో ఆడాలో నాకు క్లారిటీ ఉంది. తొలి 30-40 బంతులు ఆడగలిగితే.. నా శైలిలో బ్యాటింగ్ చేయడం సులువవుతోంది.నేను పరిస్థితులను అందిపుచ్చుకొని పరుగులు చేసేందుకు ప్రయత్నిస్తాను. నా బ్యాటింగ్ పొజిషన్‌పై టీమ్‌మేనేజ్‌మెంట్ నాకు క్లారిటీ ఇచ్చింది. కానీ ఇప్పుడు నా బ్యాటింగ్ స్థానం ఏంటో చెప్పలేను. మీరు తొలి రోజు ఆట వరకు ఆగాల్సిందే. రేపు కెప్టెన్ రోహిత్ శర్మ మీడియా సమావేశానికి వస్తాడు.'అని కేఎల్ రాహుల్ తెలిపాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609